ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -209 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 28 మే 2025



# కార్యకర్తే అధినేత



## మహానాడు వేదికగా చంద్రబాబు

త్యాగాలను వృథా కానివ్వం.. గుర్తింపు ఇస్తాం.. సంక్షేమం అమలు తథ్యం

టీడీపీ విధానాలు, ఆలోచనలు.. అన్ని పార్టీలకూ బ్లూప్రింట్

ప్రజల వద్దకు పాలన, జవాబుదారీని దేశానికి పరిచయం చేశాం

తెలుగు రాష్ట్రాల్లోని నాయకులంతా టీడీపీ వర్సిటీలో చదివిన విద్యార్థులే

11 నెలల్లో 4.95 లక్షల కోట్ల పెట్టుబడులు.. సూపర్ 6 అమలు బాధ్యత మాది



**కడప, మే 27ఆంధ్ర ప్రగతి**

దేవుని గడపలో జరిగే ఈ మహానాడు చరిత్ర సృష్టించబోతోంది. ఉమ్మడి కడప జిల్లాలో పది స్థానాలకు ఏడు స్థానాలు గెలిచి సత్తా చాటాం. ఈసారి ఇంకాస్త కష్టపడితే పదికి పది స్వీప్ చేస్తాం. కడపలో ప్రజలు ఇచ్చిన తీర్పుకు ధన్యవాదాలు తెలపడం కోసమే ఈ మహానాడు నిర్వహిస్తున్నాం అని చంద్రబాబు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే పసుపు పండుగ మహానాడు మంగళవారం ఉదయం కడపలో ఆరంభమైంది. ప్రాణ సమాణమైన టీడీపీ కుటుంబ సభ్యులందరికీ స్వాగతం అంటూ కడప మహానాడులో సీఎం చంద్రబాబు నాయుడు తన ప్రసంగాన్ని ఆరంభించారు. కడప గడ్డపై తొలిసారి మహానాడు నిర్వహిస్తున్నామని, దేవుని కడపలో జరిగే మహానాడు చరిత్ర సృష్టించబోతోందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో 57 శాతం ఓట్ షేరింగ్ సాధించాం. ఎన్డీఏతో సంబంధం పెట్టుకోవడం వల్ల కూడా మనకు కలిసి వచ్చింది. పార్టీ పని అయిపోయిందని అనుకునే వాళ్లకు.. వాళ్ల పని అయిపోయింది. పాలన అంటే హత్య రాజకీయాలు, వేధింపులు, తప్పుడు కేసులు కాదు. విధ్వంసం పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ప్రశ్నించిన కార్యకర్తలని అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారు. పీక కోస్తునా చంద్రయ్య జై తెలుగుదేశం అంటూ ప్రాణాలు వదిలాడు. ఆయనే మనకు స్ఫూర్తి. ఆ స్ఫూర్తే పార్టీని నడిపిస్తుంది. ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా కార్యకర్తల్లో అదే జోరు.



మిగతా 2లో 3లో

## చైనా, పాక్‌లకు చెక్: భారత్ సొంత స్టెల్త్ ఫైటర్ జెట్ తయారీకి గ్రీన్ సిగ్నల్!

భారత్ సొంత స్టెల్త్ ఫైటర్ జెట్ తయారీకి రక్షణ శాఖ ఆమోదం

ఏడీఏ ఆధ్వర్యంలో ఐదో తరం యుద్ధ విమానాల రూపకల్పన

ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో ప్రాజెక్టు అమలు



2లో

## రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

తెనాలి ఘటన: చంద్రబాబు సర్కారుపై జగన్ తీవ్ర విమర్శలు

యువకులపై పోలీసుల థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆరోపణలు

పోలీసులకు అపరిమిత అధికారాలు ఇచ్చారని విమర్శ



**మే 27ఆంధ్ర ప్రగతి**గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో ముగ్గురు దళిత, మైనారిటీ యువకులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్న ఆరోపణల నేపథ్యంలో, వైసీపీ అధినేత జగన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనను ఉటంకిస్తూ ఆయన చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మిగతాది 2లో...

## రెండో విడత పద్మ పురస్కారాలు

- శోభనకు పద్మభూషణ్, మందకృష్ణకు పద్మశ్రీ ప్రదానం
- ఢిల్లీలో ఘనంగా పద్మ పురస్కారాల కార్యక్రమం
- నటి శోభనకు పద్మభూషణ్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణకు పద్మశ్రీ



ఢిలీ **మే 27ఆంధ్ర ప్రగతి**

దేశ రాజధాని ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో మంగళవారం సాయంత్రం పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరై, వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులకు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలను అందజేశారు. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మొత్తం ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా, తొలి విడతలో నందమూరి బాలకృష్ణ, డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి వంటి తెలుగు ప్రముఖులతో పాటు మిగతాది 2లో...

## రాజీవ్ యువ వికాసం పథకం.. 5 లక్షల మందికి లబ్ధి

డిప్యూటీ సీఎం కీలక ప్రకటన

జూన్ 2 నుంచి 9 వరకు మంజూరు పత్రాల పంపిణీకి నిర్ణయం

జూన్ 15 తర్వాత యూనిట్ల గ్రౌండింగ్ ప్రారంభం

అక్టోబర్ 2 నాటికి 5 లక్షల మందికి లబ్ధి చేకూర్చేలా ప్రణాళిక

తొలి దశలో లక్ష రూపాయలలోపు యూనిట్లకు ప్రొసీడింగ్స్ జారీ

**మే 27ఆంధ్ర ప్రగతి**

తెలంగాణ రాష్ట్రంలో రాజీవ్ యువ వికాసం పథకం అమలు తీరుపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ పథకం ద్వారా యువతకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వేగవంతం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

సమావేశం అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన మంజూరు పత్రాలను మిగతాది 2లో...



## థియేటర్లలో తనిఖీలు

పవన్ ఆదేశాలతో వెంటనే రంగంలోకి అధికారులు...

టికెట్ ధరల గురించి ఫిల్మ్ ఛాంబర్ ద్వారానే రావాలని స్పష్టీకరణ

తన సినిమాకు కూడా ఇదే వర్తిస్తుందన్న డిప్యూటీ సీఎం

ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలతో థియేటర్లపై అధికారుల దృష్టి

కాకినాడ సినిమా రోడ్డులోని థియేటర్లలో ఆర్డీవో, ఎమ్మార్వోల తనిఖీలు

తినుబండారాల అధిక ధరలు, నాణ్యతపై పవన్ ఆరా

సినిమా హాళ్లలో గుత్తాధిపత్యంపై విచారణకు మంత్రికి సూచన

ధరలు తగ్గితే ప్రేక్షకులు పెరుగుతారని, ప్రభుత్వానికి ఆదాయమన్న పవన్



**మే 27ఆంధ్ర ప్రగతి**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఇచ్చిన ఆదేశాలతో అధికార యంత్రాంగంలో చలనం వచ్చింది. సినిమా హాళ్లలో తినుబండారాల అధిక ధరలు, నిర్వహణ లోపాలపై ఆయన దృష్టి సారించడంతో అధికారులు తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా కాకినాడలో ఈ తనిఖీల ప్రభావం స్పష్టంగా కనిపించింది.

కాకినాడ సినిమా రోడ్డులో ఉన్న చాణక్య, చంద్రగుప్త థియేటర్లలో ఆర్డీవో, ఎమ్మార్వోలు, పోలీసు, అగ్నిమాపక సిబ్బంది బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పెద్దపూడి, కాజులూరు, తాళ్లరేవు, కరప, కాకినాడ, కాకినాడ రూరల్ ఎమ్మార్వోలు పాల్గొన్నారు. రాష్ట్రంలోని సినిమా హాళ్ల నిర్వహణను పకడ్బందీగా మార్చి, ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవల స్పష్టం చేసిన విషయం తెలిసిందే. సినిమా హాళ్ల బంద్ ప్రకటన నేపథ్యంలో, మిగతాది 2లో...

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# త్యాగాలను వృథా కానివ్వం.. గుర్తింపు ఇస్తాం.. సంక్షేమం అమలు తథ్యం



(మొదటి పేజి తరువాయి)

ఏమీ ఆశించకుండా పార్టీ జెండా మోస్తున్న కార్యకర్తల వల్లే విజయం సాధ్యమైందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు.కడపలో ప్రజలు ఇచ్చిన తీర్పుకు ధన్యవాదాలు తెలపడం కోసమే ఈ మహానాడు నిర్వహిస్తున్నాం అని సీఎం తెలిపారు. ఉమ్మడి కడప జిల్లాలో పది స్థానాలకు ఏడు స్థానాలు గెలిచి సత్తా చాటాం అని, ఈసారి ఇంకాస్త కష్టపడితే పదికి పది స్వీప్ చేస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. మహానాడులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... 'రాయలసీమలో మహానాడు అంటే తిరుపతిలో ఉండేది. తిరుమల తొలిగడప కడపలో ఈరోజు మహానాడు చేసుకుంటున్నందుకు ఆనందంగా ఉందన్నారు. అనంతరం సభ ప్రారంభమైంది. పార్టీ పని అయిపోయిందని అనుకునే వాళ్లకు.. వాళ్ల పని అయిపోయింది. అని సిఎం చంద్రబాబు అన్నారు. ఉదయం 10 గంటల వరకు ప్రతినిధుల నమోదు కార్యక్రమం జరిగింది. సిఎం చంద్రబాబు పార్టీ సభ్యత్వాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అక్కడ ఏర్పాటు- చేసిన ఫోటో ప్రదర్శనను తిలకించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్రమార్కులను శిక్షించే బాధ్యత ప్రజలు మనకు ఇచ్చారని, తప్పు చేసిన వారిని ఉపేక్షించేదే లేదని సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. ఏపీలో నేరస్తులకు చోటు లేదని, ఎవరు అవినీతి చేసినా మొత్తం కక్కిస్తామన్నారు. నేరస్తులు ఎక్కడున్నా వదిలిపెట్టం అని, తప్పు చేసిన వారికి కాస్త ఆలస్యమైనా శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ అవినీతి,



అక్రమాలపై రాజీలేని పోరాటం చేశాం అని.. అవినీతిపై పోరాటం చేస్తే ఇప్పుడు సీబీఐ విచారణ చేసే పరిస్థితి వచ్చిందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. మూడు రోజుల పాటు మహానాడులో సీఎం చంద్రబాబు మాట్లాడారు. ఈ రాష్ట్ర దశ దిశా మార్చే కార్యక్రమాలు చేపడతాం. తండ్రి ఆస్తిలో బాలికలకు హక్కు దగ్గర నుంచి డ్వాక్రా సంఘాల సాధికారత వరకు మహిళలకు పెద్దపీట వేశాం. రాజకీయ పాఠశాలలో నేను కూడా నిత్య విద్యార్థినే. నేను ఒక సైనికుడిని, నిరంతరం పోరాటం చేస్తా.



మీరు, నేను కలిస్తే ఆకాశమే హద్దుగా పనిచేయ గలుగుతాం. తెలుగుదేశం పార్టీ నీతి నిజాయితీతో రాజకీయాలు చేస్తుంది. ప్రతిపక్షంలో అవినీతిపై పోరాటం చేశాం. ఆంధ్రప్రదేశ్లో ఉన్న ఏ పార్టీలో చూసినా టీడీపీ పార్టీ యూనివర్సిటీలో చదివిన విద్యార్థులే ఉన్నారు. కేంద్రంలో మన రాష్ట్ర పరపతి పెరిగింది. దేశంలోనే అన్ని పార్టీలు మనల్ని చూసి బీసీలను గుర్తించేలా వచ్చారు. దేశంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అనేక నిర్ణయాలలో టీడీపీ కీలక పాత్ర పోషించింది. కడపలో జరుగుతున్న ఈ మహానాడు ఒక చరిత్రను తిరగరాస్తుంది' అని సీఎం చంద్రబాబు అన్నారు. జల హారతి ద్వారా ప్రతి ఎకరాకు నీరు ఇవ్వడం కోసమే నదులు అనుసంధానం చేపట్టాం. హైటెక్ సిటీతో హైదరాబాదులో ఆనాడు నేను ఐటీని ప్రారంభించాను. ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీకి ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తాం. విజన్ ఆంధ్రతో 2047లో తీసుకొస్తాం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీనే మన విధానం. 2047కు పేదరికం లేకుండా చేస్తాం. ఆర్థిక అసమానతలు తొలగించి అందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలన్నదే నా ధ్యేయం. అవినీతిపై రాజీలేని పోరాటం చేస్తాం. టీ-డపీ అవినీతిపై పోరాటం చేస్తే ఇప్పుడు సీబీఐ విచారణ చేసే పరిస్థితి వచ్చింది. ఓబులాపురం అక్రమ మైనింగ్పై మనం చేసిన ఉద్యమం దేశవ్యాప్తంగా సంచలనం. వైసీపీ ప్రభుత్వంలో స్కామ్ లెక్కలు లెక్క పెడుతున్నాం. అక్రమార్కులను శిక్షించే బాధ్యత ప్రజలు మనకు ఇచ్చారు. తప్పు చేసిన వారిని ఉపేక్షించేదే లేదు. ఏపీలో నేరస్తులకు చోటు లేదు, ఎవరు అవినీతి చేసినా మొత్తం కక్కిస్తాం. నేరస్తులు ఎక్కడున్నా వదిలిపెట్టం, తప్పు చేసిన వారికి కాస్త ఆలస్యమైనా శిక్ష తప్పదు' అని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. కేంద్ర సహకారంతో రాష్ట్రాన్నినిలబెడుతున్నాం. ప్రజల్లో అలజడి పోయింది, అశాంతి పోయింది. కూటమి ప్రభుత్వంతో మనశ్శాంతి వచ్చింది. 64 లక్షల మందికి పెన్షన్లు పెంచాం. దీపం పథకంతో కోటి మందికి లబ్ధి చేకూర్చాం. అర్చకులు, ఇమాములు, మౌజన్లకు గౌరవ వేతనాలు పెంచాం. పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని పెంచి పెట్టు-డులు తెస్తున్నాం. 76 ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టాం. 4 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. 10 లక్షల కోట్లు- వారసత్వ అప్పు ఉంది. పాఠశాలలు ప్రారంభించే లోపు తల్లికి వందనం ఇస్తాం. రైతుకు న్యాయం చేయడానికి టీడీపీ సిద్ధంగా ఉంది. రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మారుస్తాం అని సీఎం చెప్పుకొచ్చారు.

## -బడి పెట్టె ముందు రోజు తల్లికి వందనం.

**03 పథకాలపై క్లారిటీ ఇచ్చిన సియం చంద్రబాబు. -ఆగస్టు 15న ఉచిత బస్సు ప్రయాణం.**

**-ఈ ఏడాది మూడు విడతలుగా అన్నదాత సుఖీభవ.**

తెలుగుదేశం పార్టీ కడపలో నిర్వహిస్తున్న మహానాడు వేదికన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఆగస్టు 15 అంటే స్వాతంత్ర దినోత్సవం నుండి మరో ఎన్నికల హామీని అమలు చేయనున్నట్లు ప్రకటించారు. మహిళలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఉచిత ప్రయాణ సదుపాయాన్ని ఈరోజు నుండే ప్రారంభించనున్నట్లు టిడిపి అధినేత ప్రకటించారు.ఇక తల్లికి వందనం పథకంపై కూడా క్లారిటీ ఇచ్చారు సీఎం చంద్రబాబు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీమేరకు ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం డబ్బులు అందిస్తామన్నారు. స్కూళ్లు ప్రారంభించే ముందే ఇవి తల్లుల అకౌంట్లో పడతాయన్నారు. ఇలా తల్లికి వందనం పథకంపై వైసిపి నాయకులు చేస్తున్న ఆరోపణలపై మహానాడు వేదికనుండే స్పందించారు చంద్రబాబు.రైతులకు న్యాయం చేస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు. ఇప్పటికే రాయలసీమను హార్టికల్చర్, ఆంధ్రాలో ఆక్వా కల్చర్ అభివృద్ధి చేసామన్నారు. మిరప రైతుల కోసం కేంద్రంతో మాట్లాడి మద్దతుధర అందేలా చూసామన్నారు. అలాగే కోకో, మామిడి, పొగాకు రైతులను కూడా ఆదుకున్నామన్నారు.అన్నదాత సుఖీభవ కింద ప్రతి ఏటా 20 వేల రూపాయలు పెట్టుబడిసాయం కింద రైతులకు అందిస్తామన్నారు చంద్రబాబు. కేంద్ర ప్రభుత్వం అందించే రూ.6 వేలకు తమ డబ్బులు కూడా జోడించి రూ.20 వేలను మూడు విడతల్లో అందిస్తామన్నారు. కేంద్రం పీఎం కిసాన్ ఎప్పుడు విడుదల చేస్తే అప్పుడే తాముకూడా మొదటవిడత డబ్బులు అందిస్తామన్నారు. అంటే ఈ ఏడాదే అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తామని చంద్రబాబు స్పష్టం చేసారు.రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆదాయం రూ.55 లక్షలు పెంచే బాధ్యత తమదని చంద్రబాబు అన్నారు. సుసంపన్నమైన, ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన సొసైటీని తీర్చిదిద్దుతామని... 20247 నాటికిజీరో పావర్టి సాధిస్తామన్నారు. దేశానికే రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. ఆర్థిక అసమానతలు తగ్గించి ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండేలా చూస్తామన్నారు. రాబోయే 10 సంవత్సరాల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మార్చి ఆటో పైలట్ లో పెడతామన్నారు.

# థియేటర్లలో తనిఖీలు

(మొదటి పేజి తరువాయి)

సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తమ శాఖ చేపట్టిన చర్యలను పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ పలు కీలక సూచనలు చేశారు.ఆంధ్రప్రదేశ్లో సినిమా హాళ్ల నిర్వహణను పటిష్టంగా చేపట్టి, ప్రేక్షకులకు నాణ్యమైన సేవలు అందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. పవన్ తో సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ సమావేశమయ్యారు. సినిమా హాళ్ల బంద్ ప్రకటన, ఆ తర్వాత శాఖాపరంగా తీసుకున్న చర్యల గురించి పవన్ కు దుర్గేశ్ వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేశారు.కొత్త సినిమాల విడుదల సమయంలో టికెట్ ధరల పెంపు కోసం నిర్మాతలు వ్యక్తిగతంగా కాకుండా, తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి (ఫిల్మ్ ఛాంబర్) ద్వారానే ప్రభుత్వాన్ని సంప్రదించేలా పటిష్టమైన విధానాన్ని అమలు చేయాలని పవన్ స్పష్టం చేశారు. త్వరలో విడుదల కానున్న తన చిత్రం 'హరిహర వీరమల్లు'కు కూడా ఇదే నిబంధన వర్తిస్తుందని, నిర్మాత నేరుగా కాకుండా ఫిల్మ్ ఛాంబర్ ద్వారానే ధరల పెంపు ప్రతిపాదనలు పంపాలని తేల్చిచెప్పారు. టికెట్ ధరలు, సినిమా హాళ్ల నిర్వహణ వంటి ఏ విషయంలోనైనా ప్రభుత్వ శాఖలు తమ విధులను కచ్చితంగా నిర్వర్తించాలని సూచించారు.

సినిమా హాళ్లలో టికెట్ ధరలతో పాటు తినుబండారాలు, శీతల పానీయాలు, చివరికి వాటర్ బాటిల్ ధరలు కూడా అధికంగా ఉండటంపై సమావేశంలో చర్చ జరిగింది. వీటి వాస్తవ ధరలు, విక్రయ ధరలు, నాణ్యతా ప్రమాణాలపై సంబంధిత శాఖల అధికారులు నిరంతర పర్యవేక్షణ జరిపి, ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని పవన్ ఆదేశించారు. మల్టీప్లెక్సులు, సింగిల్ స్క్రీన్లలో ఆహార పదార్థాల వ్యాపారంలో గుత్తాధిపత్యం నడుస్తోందన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని మంత్రి దుర్గేశ్ కు సూచించారు. తినుబండారాల ధరలు అందుబాటులో ఉంటేనే ప్రేక్షకులు కుటుంబాలతో సినిమాకు వస్తారని, తద్వారా ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఆదాయం కూడా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై పన్నుల శాఖతో సమీక్షించాలని తెలిపారు.

సినిమా హాళ్ల బంద్ ప్రకటన వెనుక ఉన్న కారణాలు, కొందరు వ్యక్తుల ప్రమేయం, ఇద్దరు నిర్మాతలు తమకు సంబంధం లేదని ప్రకటించడం, తూర్పు గోదావరి జిల్లా నుంచే బంద్ ప్రకటన రావడం వంటి అంశాలపై చర్చించారు. బంద్ వెనుక ఒక నిర్మాత, థియేటర్లు కలిగిన రాజకీయ నాయకుడి ప్రమేయం ఉందని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఆ కోణంలో కూడా దర్యాప్తు చేయాలని పవన్ సూచించారు.

"ఈ బంద్ ప్రకటన వెనుక ఎవరున్నా, వారు జనసేన పార్టీకి చెందినవారైనా సరే, కఠిన చర్యలు తీసుకోవాలి. బెదిరింపులతో వ్యాపారాలు చేసే అనారోగ్యకర వాతావరణాన్ని సహించవద్దు" అని స్పష్టం చేశారు. సినిమా వ్యాపారం సజావుగా సాగేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని ఫిల్మ్ ఛాంబర్, నిర్మాతల మండలి, ఇతర సినీ సంఘాలకు తెలియజేయాలని ఆదేశించారు. అలాగే, ప్రభుత్వం తీసుకురానున్న సమగ్ర సినిమా అభివృద్ధి పాలసీ కోసం సినీ పరిశ్రమలోని అన్ని వర్గాల నుంచి సూచనలు స్వీకరించాలని చెప్పారు. న్ కల్యాణ్ పలు కీలక సూచనలు చేశారు.

సినిమా హాళ్లలో టికెట్ ధర కంటే పాప్కార్న్, ఇతర తినుబండారాలు, శీతల పానీయాలు, చివరికి మంచినీళ్ల సీసాల ధరలు కూడా అధికంగా ఉండటంపై సమావేశంలో చర్చించారు. వీటి వాస్తవ ధరలు, ప్రస్తుత విక్రయ ధరలు, నాణ్యతా ప్రమాణాలను సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, ధరల నియంత్రణ చేపట్టాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా మల్టీప్లెక్సులు, సింగిల్ స్క్రీన్లలో ఆహార పదార్థాలు, శీతల పానీయాల వ్యాపారంలో గుత్తాధిపత్యం కొనసాగుతోందన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందని, దీనిపై సమగ్ర విచారణ జరపాలని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికి ఆయన సూచించారు.

కుటుంబ సమేతంగా సినిమాకు వచ్చే ప్రేక్షకులు తినుబండారాలు, పానీయాల ధరలు చూసి వెనుకంజ వేసే పరిస్థితి ఉండకూడదని పవన్ అభిప్రాయపడ్డారు. ధరలు అందుబాటులో ఉంటే ప్రేక్షకుల సంఖ్య పెరిగి, పన్నుల రూపంలో ప్రభుత్వానికి ఆదాయం కూడా మెరుగుపడుతుందని ఆయన అన్నారు. ఈ అంశంపై పన్నుల శాఖతో కూడా పరిశీలన చేయించాలని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి చేసిన ఈ సూచనల నేపథ్యంలోనే అధికారులు తక్షణమే రంగంలోకి దిగి థియేటర్లలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగే అవకాశం ఉందని తెలుస్తోంది.

## చైనా, పాక్లకు చెక్: భారత్ సొంత స్టెల్త్ ఫైటర్ జెట్ తయారీకి గ్రీన్ సిగ్నల్!

వైమానిక దళం బలోపేతమే లక్ష్యంగా కీలక నిర్ణయం భారత రక్షణ రంగం మరో కీలక ముందడుగు వేసింది. దేశీయంగానే అత్యాధునిక ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్లను తయారు చేసుకునే ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ ఆమోదముద్ర వేశారు. చైనా తన వైమానిక శక్తిని వేగంగా విస్తరించుకోవడమే కాకుండా, పాకిస్థాన్కు కూడా అత్యాధునిక యుద్ధ విమానాలను అందించేందుకు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో భారత్ ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.ఈ సరికొత్త యుద్ధ విమానం రెండు ఇంజన్లతో, ఐదో తరం (ఫిఫ్త్ జనరేషన్) సైనిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపుదిద్దుకోనుంది. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఏజెన్సీ (ఏడీఏ) పర్యవేక్షించనుంది. భారత రక్షణ మంత్రిత్వ శాఖ వెలువరించిన ప్రకటన ప్రకారం, ఈ స్టెల్త్ ఫైటర్ ప్రోగ్రామ్ను పూర్తిగా దేశీయ సంస్థలే ముందుకు తీసుకెళతాయి. ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రైవేటు సంస్థలు కూడా స్వతంత్రంగా లేదా జాయింట్ వెంచర్గా ఈ ప్రాజెక్టులో పాల్గొనేందుకు బిడ్లు దాఖలు చేయవచ్చని రక్షణ శాఖ స్పష్టం చేసింది.

ఈ ప్రాజెక్టులో భాగంగా, స్టెల్త్ విమానం నమూనా (ప్రోటోటైప్)ను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వ, ప్రైవేటు రంగ రక్షణ సంస్థల నుంచి ప్రాథమిక ఆసక్తి వ్యక్తీకరణలను (ఈఓఐ) ఏడీఏ త్వరలో ఆహ్వానించనుంది. రక్షణ రంగంలో ప్రైవేటు తయారీని ప్రోత్సహించడంతో పాటు, దేశంలో యుద్ధ విమానాల తయారీలో ప్రధాన పాత్ర పోషిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)పై ఒత్తిడి తగ్గించేందుకే ఈ ఏడాది మార్చిలో ఒక ఉన్నత స్థాయి రక్షణ కమిటీ ప్రైవేటు సంస్థల భాగస్వామ్యానికి సిఫార్సు చేసింది.ప్రస్తుతం భారత వైమానిక దళంలో ఎక్కువగా రష్యా, ఫ్రెంచ్ యుద్ధ విమానాలే ఉన్నాయి. భారత వైమానిక దళంలో ఆమోదించిన 42 స్క్వాడ్రన్లకు గాను ప్రస్తుతం 31 స్క్వాడ్రన్లు మాత్రమే ఉండటంతో, ఈ కొరతను అధిగమించేందుకు కూడా స్టెల్త్ ఫైటర్ ప్రాజెక్టు ఊతమిస్తుందని భావిస్తున్నారు.

చైనా తన వైమానిక దళాన్ని వేగంగా విస్తరించుకోవడమే కాకుండా, పాకిస్థాన్ వైమానిక దళ విస్తరణకు కూడా సహాయం చేస్తుండటంతో, భారత్ తన స్వదేశీ స్టెల్త్ విమాన ప్రాజెక్టును వేగవంతం చేయాలని నిర్ణయించింది. భారత్ ప్రస్తుతం ఐదో తరం సైనిక విమానాల అభివృద్ధిపై దృష్టి సారించగా, చైనా ఇప్పటికే తన ఆరో తరం యుద్ధ విమానం (చెంగ్డూ ఎయిర్క్రాఫ్ట్ కార్పొరేషన్ అభివృద్ధి చేసిన జే-36గా భావిస్తున్నారు) నమూనాను ప్రదర్శించి, పరీక్షలు కూడా నిర్వహించింది.

## రెండో విడత పద్మ పురస్కారాలు

(మొదటి పేజి తరువాయి)

మొత్తం 71 మందికి ఏప్రిల్ 28న పురస్కారాలు ప్రదానం చేశారు. తాజాగా జరిగిన రెండో విడత కార్యక్రమంలో మరికొందరు ప్రముఖులు ఈ గౌరవాన్ని అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీనటి శోభన పద్మభూషణ్ పురస్కారాన్ని స్వీకరించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పద్మశ్రీ అవార్డును ప్రదానం చేశారు. ఆంధ్రప్రదేశ్కు చెందిన వి. రాఘవేంద్రాచార్య పంచముఖి (సాహిత్యం, విద్య), ప్రొఫెసర్ కేఎల్ కృష్ణ (సాహిత్యం, విద్య) కూడా రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారాలను అందుకున్నారు. ప్రముఖ కన్నడ నటుడు అనంత్ నాగ్కు పద్మభూషణ్ పురస్కారం లభించింది.

## రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

(మొదటి పేజి తరువాయి)

ఆంధ్రప్రదేశ్లో ప్రస్తుత ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని బహిరంగంగా ఉల్లంఘిస్తోందని, ఇందుకు ఈ ఘటనే నిదర్శనమని ఆయన ఆరోపించారు.ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని బహిరంగంగా ఉల్లంఘిస్తోందని, పోలీసులకు అడ్డూ అదుపూ లేని అధికారాలను కట్టబెట్టిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో చట్టబద్ధమైన పాలన కరువైందని, పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రక్షణలను గాలికొదిలేసి కఠినమైన 'రెడ్ బుక్ రాజ్యాంగం' అమలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా దళితులు, వెనుకబడిన తరగతులు (బీసీ), గిరిజనులు (ఎస్టీ), మైనారిటీ వర్గాల ప్రజలు ఈ ప్రభుత్వంలో తీవ్ర అణచివేతకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తెనాలిలో జరిగిన ఘటనను ప్రస్తావిస్తూ, అయితా నగర్కు చెందిన దళిత, మైనారిటీ యువకులైన చెబ్రోలు జాన్ విక్టర్, దోమ రాకేష్, షేక్ బాబులాల్లపై పట్టపగలు పోలీసులు దారుణంగా దాడి చేశారని జగన్ తెలిపారు. "బాధితులను రోడ్డుపై కూర్చోబెట్టి, వారి పాదాలపై లాఠీలతో విచక్షణారహితంగా కొట్టారు. ఒక సర్కిల్ ఇన్స్పెక్టర్ వారి కాళ్లను తొక్కి పట్టుకుంటే, మరో అధికారి పైశాచికంగా ప్రవర్తించాడు. అక్కడే ఉన్న ఇతర సిబ్బంది ఈ అమానుష ఘటనను వీడియో తీస్తూ, నవ్వుతూ, పాత లాఠీలు విరిగిపోతే కొత్తవి అందించడం అత్యంత హేయమైన చర్య" అని జగన్ పేర్కొన్నారు.ఈ దారుణమైన సంఘటన దాదాపు నెలరోజుల పాటు వెలుగు చూడకుండా దాచిపెట్టారని, స్థానికులు భయంతో నోరు మెదపలేని పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. ఒక వీడియో వైరల్ అయిన తర్వాతే ఈ అరాచకం బయటపడిందని, ఈ ప్రభుత్వ హయాంలో నెలకొన్న భయానక వాతావరణానికి ఇది నిదర్శనమని జగన్ విమర్శించారు. "ఇది కేవలం వెలుగులోకి వచ్చిన ఒక్క ఘటన మాత్రమే. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఎన్నో అఘాయిత్యాలు భయం, బెదిరింపుల కారణంగా వెలుగు చూడటం లేదు. పోలీసులు థర్డ్-డిగ్రీ చిత్రహింసలకు పాల్పడుతున్నారు, చట్టబద్ధమైన ప్రక్రియ లేకుండా అక్రమ అరెస్టులు చేస్తున్నారు, ప్రజాస్వామ్య పునాదులను నిర్లజ్జగా అపహాస్యం చేస్తున్నారు. ఈ అడ్డూ అదుపూ లేని సంస్కృతి చట్ట అమలుపై ప్రజలకున్న నమ్మకాన్ని నాశనం చేస్తోంది, రాజ్యాంగాన్ని కేవలం కాగితపు ముక్కగా మార్చేసింది" అని జగన్ ఆందోళన వ్యక్తం చేశారు.ఇది మానవ హక్కుల తీవ్ర ఉల్లంఘన అని, రాజ్యాంగ విలువలపై ప్రత్యక్ష దాడి అని జగన్ అభివర్ణించారు. "సాక్ష్యాలను కోర్టు ముందు ప్రవేశపెట్టడమే పోలీసుల పని, వారే న్యాయమూర్తులుగా, శిక్షలు అమలు చేసేవారిగా మారడం కాదు. బహిరంగంగా కొట్టడమనేది ప్రజాస్వామ్యంలో ఆమోదయోగ్యం కాదు. ఈ క్రూరత్వానికి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి" అని జగన్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, ప్రజల ప్రాథమిక హక్కులకు రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆరోపించారు. ఈ అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

## రాజీవ్ యువ వికాసం పథకం..

(మొదటి పేజి తరువాయి)

జూన్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. అనంతరం, జూన్ 15వ తేదీ తర్వాత ఎంపికైన యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ నాటికి రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా 5 లక్షల మంది యువతకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చాలనే లక్ష్యంతో ప్రణాళిక రూపొందించినట్లు భట్టి విక్రమార్క వివరించారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ, తొలి విడతలో భాగంగా లక్ష రూపాయలలోపు విలువ గల చిన్న యూనిట్లకు ప్రాధాన్యతనిస్తూ ప్రొసీడింగ్స్ జారీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా యువత ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని ఆమె పేర్కొన్నారు.



## తెలుగుదేశంలో

# కార్యకర్తే అధినేత





- పార్టీకి ప్రాణం, ఆయుధం కూడా కార్యకర్తలే.
- కార్యకర్తల త్యాగాలు వృథా కానివ్వం, అండగా ఉంటాం.
- అభివృద్ధి, సంక్షేమం, సంస్కరణలు, సుపరిపాలనకు టీడీపీనే ట్రెండ్ సెట్టర్.
- 'స్టేట్ ఫస్ట్' మన సంకల్పం- 'పాజిటివ్ పాలిటిక్స్' మన విధానం.
- బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం అందించిన ఏకైక పార్టీ టీడీపీనే.
- 45 రోజుల్లోనే కోటి సభ్యత్వాలు నమోదు చేసి రికార్డ్ సృష్టించాం.
- 1982 నుంచి నిన్నటి విధ్వంస పాలన వరకు మనది రాజీలేని పోరాటం.
- వచ్చే ఎన్నికల్లో కడపలో 10కి 10 అసెంబ్లీ స్థానాలు గెలుద్దామని పిలుపు.

**కడప మహానాడు తొలిరోజు ప్రసంగంలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు.**

ఆంధ్ర ప్రగతి కడప,మే 27:
కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అసలు సిసలైన అధినేతలని, పార్టీకి ప్రాణం-ఆయుధం కూడా కార్యకర్తలేనని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విధ్వంస పాలకులను ఎదురొడ్డి పోరాడిన కార్యకర్తల త్యాగాలు వృథా కానివ్వమని, వారికి అండగా ఉండి సంక్షేమం అందిస్తామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, సంస్కరణలు, సుపరిపాలనకు టీడీపీనే ట్రెండ్ సెట్టర్ అని, రాష్ట్రం ఫస్ట్ మన సంకల్పమని, పాజిటివ్ పాలిటిక్స్ మన విధానమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఒక ప్రాంతీయ పార్టీగా 45 రోజుల్లోనే కోటి సభ్యత్వాలు నమోదు చేసి రికార్డ్ సృష్టించిన ఏకైక పార్టీ తెలుగుదేశమని అన్నారు. 1982లో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం మొదలు... నిన్నటి విధ్వంస పాలన వరకూ రాజీలేని పోరాటంచేశామన్నారు. మంగళవారం కడపలో జరిగిన మహానాడు తొలిరోజు సమావేశంలో ప్రారంభోపన్యాసాన్ని జై తెలుగుదేశం, జోహార్ ఎన్టీఆర్ నినాదాలతోముఖ్యమంత్రి చంద్రబాబు మొదలుపెట్టారు. అంతకుముందు, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి, జ్యోతిని వెలిగించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ క్యాడర్‌ను ఉద్దేశించి ఉద్వేగంగా ప్రసంగించారు.

-ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోతుంద.
ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా మహానాడు అంటే అదే జోరు. అదే హోరు. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే నా మనసు ఉప్పొంగుతోంది. నాకు ప్రాణసమానమైన తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులందరికీ స్వాగతం. దేశంలో అనేక రాజకీయ పార్టీలున్నాయి. మహానాడులా వేలాదిమంది ప్రతినిధులతో మంచిచెడులు, విధానాలు, ఆలోచనలు చర్చించుకునే ఏకైక పార్టీ మాత్రం తెలుగుదేశమే. రాయలసీమలో మహానాడు అంటే తిరుపతిగా ఉండేది. తొలిసారి దేవుని కడపలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక తొలి మహానాడు కడపలో ఏర్పాటు చేశాం. కడప గడ్డపై ఈ మహానాడు చూస్తుంటే ఎన్నికలు అయ్యి ఏడాదైనా కార్యకర్తల్లో ఆ కసి, ఉత్సాహం, ఉద్వేగం ఏమాత్రం తగ్గలేదు. ఉమ్మడి కడపలో 10 కి ఏడుస్థానాలు గెలిచి సత్తాచాటాం. ఈసారి మరింత కష్టపడితే 10కి 10 మనవే.ఇప్పటి వరకూ మనం 34 మహానాడులు జరుపుకున్నాం. ఈ మహానాడు సువర్ణాక్షరాలతో చరిత్ర సృష్టించబోతోంది. ఏపీ ఆర్థిక పరిస్థితికి దశ దిశ నిర్ధేశిస్తుంది. గతంలో మహానాడు అంటే ఎండలు మండేవి. ఈసారి చల్లటి వాతావరణంలో మహానాడు జరుగుతోంది.

-కార్యకర్తల పోరాట ఫలితమే ఈ అద్భుత విజయం.
2024 ఎన్నికల్లో పార్టీ సాధించిన విజయం అసామాన్యం. 93 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో చరిత్ర సృష్టించామంటే అందుకు పసుపు సైనికుల పోరాటం, త్యాగాలే కారణం. జనసేన, బీజేపీతో కలిసి పోటీ చేయడం ఈ మహా విజయానికి దోహదం చేసింది. ఏమీ ఆశించకుండా దశాబ్ధాలుగా గ్రామాల్లో జెండా మోస్తున్న కార్యకర్తల వల్లే ఇక్కడ ఉన్నాం. దీన్ని ప్రతి నేత కూడా గుర్తుంచుకోవాలి. 43 ఏళ్ల ప్రస్థానంలో దేశంలో ఏ పార్టీ ఎదుర్కోని సంక్షోభాలు ఎదుర్కొన్నాం. పార్టీ పని అయిపోయిందని మాట్లాడినవారి పనే అయిపోయింది కానీ టీడీపీ జెండా రెపరెపలాడుతూనే ఉంది. నాటి ఎన్టీఆర్ చైతన్య రథం, నేను చేసిన వస్తున్నా మీకోసం పాదయాత్ర, లోకేష్ యువగళం వరకూ కార్యకర్తల్లో అదే స్ఫూర్తి.

### -గొంతు కోసినా జై తెలుగు దేశం అన్నారు.
పాలన అంటే హత్యా రాజకీయాలు, కక్ష సాధింపులు, వేధింపులు, తప్పుడు కేసులుగా గత పాలకులు మార్చారు. విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. దీన్ని ప్రశ్నించిన టీడీపీ నేతలు, కార్యకర్తలను వెంటాడి వేటాడి ప్రాణాలు తీశారు. అక్రమ కేసులు పెట్టి వేధించారు. కానీ ఒక్క కార్యకర్త కూడా ఎత్తిన జెండా దించలేదు. ప్రశ్నించినవారి గొంతునొక్కేందుకు గొంతులు కోశారు. మన పసుపు సింహం చంద్రయ్య గొంతు కోస్తున్నా జై తెలుగుదేశం అని ప్రాణాలు వదిలాడు. ఎందరో కార్యకర్తలు ప్రాణత్యాగాలు చేశారు. వారి స్ఫూర్తి టీడీపీలో శాశ్వతంగా ఉంటుంది. ఎత్తిన జెండా దించని కార్యకర్తల త్యాగాల వల్లే కూటమి అధికారంలోకి వచ్చింది. మీ త్యాగాలకు మహానాడు వేదికగా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. మీ త్యాగాలు వృథా కానివ్వం. కార్యకర్తల కష్టాలను గుర్తిస్తాం. సంక్షేమం అందిస్తాం. వర్షాలు వస్తున్నా మహానాడు జయప్రదం చేయాలని వచ్చిన కార్యకర్తలను చూస్తుంటే ఆనందంగా ఉంది.

### -పాలనలో టీడీపీ ట్రెండ్ సెట్టర్.
దేశంలో అనేక పార్టీలు ఉన్నాయి. కానీ ప్రజల జీవితాలను ఇంతలా ప్రభావితం చేసిన పార్టీ మాత్రం టీడీపీనే. అటు తెలంగాణ నుంచి ఇటు ఉత్తరాంధ్ర వరకూ అభివృద్ధి అంటే టీడీపీ ఆవిర్భావం ముందు, తర్వాతగా చూడాలి. ఇది చరిత్ర చెప్పిన వాస్తవం. సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలకు టీడీపీనే ట్రెండ్ సెట్టర్. టీడీపీ పాలనే బ్రాండ్ అంబాసిడర్. పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు నుంచి ఆడబిడ్డల ఆస్తి హక్కు వరకూ, బాలికా విద్యకు ప్రోత్సాహం నుంచి ప్రత్యేక మహిళా వర్సిటీ వరకూ, లోటు కరెంటు నుంచి మిగులు విద్యుత్ వరకూ రూ. 2 కే కిలో బియ్యం నుంచి పక్కా ఇళ్ల వరకూ, రూ.30 పింఛను నుంచి రూ.4 వేల పింఛను వరకూ, వంట కష్టాలను దీపం పథకం తప్పించడం నుంచి డ్వాక్రా సంఘాల సాధికారత వరకూ నిరుద్యోగ పరిస్థితులను నుంచి ఐటీ ఉద్యోగాలతో విదేశాల్లో సత్తా చాటే వరకూ, సీమలో రైతుల సాగునీటి కోసం తల్లడిల్లే పరిస్థితి నుంచి డ్రిప్ సబ్సిడీలతో సిరులు పండించే వరకూ, బడుగు బలహీన వర్గాలకు అధికారం చూపిన తొలి పార్టీ టీడీపీ. అడిగే పరస్థితి నుంచి బీసీలు శాసించే పరిస్థితికి తెచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం. ఒక వర్గం, ఒక ప్రాంతం అని కాదు ఏ అంశమైనా పసుపు జెండా పుట్టకముందు పుట్టిన తర్వాత అని గీత గీసి చెప్పే పరిస్థితి. మనందరం టీడీపీ రాజకీయ పాఠశాలలో విద్యార్థులమే.

### -నేను నిత్య విద్యార్థిని.
నేను నిత్య విద్యార్థిగా ఉంటాను. ప్రతిరోజూ నేర్చుకుని ప్రజలకు ఉపయోగపడతాను. కార్యకర్తలే నాకు ఆయుధాలు. మీరు నేనూ కలిస్తే ఆకాశమే హద్దుగా పనిచేయొచ్చు. పాజిటివ్ పాలిటిక్స్ మన విధానం, రాష్ట్రం ఫస్ట్ అనేది మన సంకల్పం. ప్రతిపక్షంలో అవినీతిపై పోరాడాము. అధికారంలోకి రాగానే అవినీతి రహిత పాలన అందిస్తున్నాము. ప్రజల ఆస్తులు, ప్రజల హక్కులకు రక్షణ కల్పించాం. ఇకపైనా చేస్తాం. భావితరాల భవిష్యత్ కు అవసమైన పాలసీలు తెచ్చాం. పాజిటివ్ పాలటిక్స్ తో రాజకీయాల్లో విలువలు పెంచిన పార్టీ టీడీపీనే. నేడు తెలుగు రాష్ట్రాల్లో వివిధ పార్టీల్లో టీడీపీ యూనివర్సిటీలో చదివిన విద్యార్థులే ఉన్నారంటే అదీ మన సత్తా. మనది మోస్ట్ సక్సెస్ ఫుల్ మోడల్. ప్రజలిచ్చిన తీర్పును ప్రజా సంక్షేమం, రాష్ట్ర ప్రయోజనాలకే ఉపయోగించాం. సొంత అవసరాలకు వాడలేదు. వాడము. అదే టీడీపీ చిత్తశుద్ధి. మన పార్టీ విధానాలు, మన ఆలోచనలు దేశంలో ఇతర పార్టీలకు బ్లూ ప్రింట్ గా నిలిచాయి.

### -సామాజిక న్యాయం టీడీపీతోనే సాధ్యం.
రాజకీయాల్లో సామాజిక న్యాయం టీడీపీ తెచ్చిన అతిపెద్ద విప్లవం. అట్టడుగు వర్గాలకు రాజకీయ అవకాశాలు ఇచ్చాం. 40 ఏళ్లకు ముందే బీసీలను రాజకీయాల్లో భాగస్వాములు చేశాం. ఇదే టీడీపీని తిరుగులేని శక్తిగా మార్చింది. మన తర్వాత దేశంలో అన్ని పార్టీలు బీసీలను గుర్తించే పరిస్థితి వచ్చింది. సంస్థాగతంగా దేశంలో బలమైన పార్టీ టీడీపీ. ఒక ప్రాంతీయ పార్టీగా పుట్టి కోటి సభ్యత్వాతలను 45 రోజుల్లోనే పూర్తి చేసిన ఏకైక పార్టీ టీడీపీ.

-జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర.
జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాల్లో టీడీపీ కీలకపాత్ర పోషించింది. వాట్ ఏపీ థింక్స్ టుడే... ఇండియా థింక్స్ టుమారో అనేది అనేక సార్లు నిరూపణ అయ్యింది. విద్యుత్ సంస్కరణలు, పీపీపీ విధానంలో మౌలిక సదుపాయాలు, ప్రజల వద్దకు పాలన, జవాబుదారీ వ్యవస్థ వంటివి దేశానికి పరిచయం చేశాం. ప్రస్తుత టెక్నాలజీ యుగంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పార్టీ విధానంలో నూతనత్వం తీసుకొద్దాం. కడప గడ్డపై జరుగుతున్న మహానాడులో అనేక నిర్ణయాలు చర్చించి భావితరాల భవిష్యత్‌కు కార్యక్రమ రూపకల్పన చేస్తాం. ఈ మహానాడు భవిష్యత్‌ను ఒక దశదిశా నిర్దేశించే విధంగా ఉండబోతోంది.




### -అభివృద్ధికి కేరాఫ్ ఏపీ కాబోతోంది.
స్వాతంత్రం వచ్చిన తర్వాత 78 ఏళ్లలో ఎంత అభివృద్ధి జరిగిందో రాబోయే 22 ఏళ్లలో అంతకుమించి రెట్టింపు అభివృద్ధి జరగబోతోంది. 2025 మహానాడు ఒక చరిత్ర తిరగరాయబోతోంది. మంత్రి లోకేష్ ఆరు శాసనాలతో ఒక బ్లూ ప్రింట్ విడుదల చేస్తారు. నేరస్థులు ఎక్కడున్నా వదిలిపెట్టే సమస్య లేదు. నదుల అనుసంధానం, పోలవరం పూర్తి చేసి జలహారతి ద్వారా ప్రతి ఎకరాకు నీరిచ్చి తెలుగు ప్రజల రుణం తీర్చేలా తీర్మానం చేస్తాం. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు నాంది పలుకుతాం. రోడ్లు, రైల్వే, పోర్టులు, ఎయిర్ పోర్టులు వంటివి చేసి ప్రపంచంలోనే లాజిస్టిక్ కాస్ట్ తగ్గేలా మన ఆలోచనలు ఉంటాయి. ఆ రోజు నేను హైటెక్ సిటీ నిర్మించి హైదరాబాద్ లో ఐటీ తెచ్చాను. ఈ మహానాడు ద్వారా క్వాంటమ్ వ్యాలీ, ఏఐకి ప్రాధాన్యత ఇచ్చి తెలుగుజాతిని ముందుకు నడిపిస్తాను. ప్రధాని నాయకత్వంలో వికసిత్ భారత్ తయారుచేస్తే మనం స్వర్ణాంధ్ర 2047 తెచ్చాం. 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ ధ్యేయంగా పెట్టుకుని ప్రతి ఒక్కరి ఆదాయం రూ. 55 లక్షలు ఉండేలా కార్యక్రమం రూపకల్పన చేశాం. ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెరగాలి. 2047 నాటికి జీరో పావర్టీ సాధించి దేశానికి ఒక దశదిశ నిర్దేశిస్తాం. ఆ తర్వాత పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గించే విధానానికి శ్రీకారం చుడతాం. అందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండటం మన విధానం. రాబోయే పదేళ్లలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితినే కాదు మనం అనుకున్న విధానాలు అమలు చేసి వ్యవస్థనుగాడిలో పెట్టే బాధ్యత నాది. ప్రపంచంలోనే తెలుగు జాతి నెంబర్ వన్ గా చేసే బాధ్యత మనందరిదీ.



### -విధ్వంస పాలకులను ప్రజలు తరిమికొట్టారు.
గతంలో ప్రభుత్వాలు చేసిన అవినీతి ఒక ఎత్తయితే వైసీపీ చేసిన అవినీతి ఒక ఎత్తు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విధ్వంస పాలకుల స్కాములు లెక్కబెడుతున్నాం. విచారణకు ఆదేశాలిచ్చాం. ఎవరు అవినీతి చేసినా కక్కించే బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వం తీసుకుంటుంది. ఎన్నికల్లో మనల్ని గెలిపించి అవినీతి పాలకులను ప్రజలు తరిమేశారు. అక్రమార్కులను శిక్షించే బాధ్యత మనకిచ్చారు. ప్రజా సంపద దోచిన వారిని, గాడి తప్పిన నేతలను, అధికారులను ఉపేక్షించం. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు. మనం అధికారంలోకి వచ్చి ఏడాదయింది. ఏడాది క్రితం రాష్ట్రమంతటా సంక్షోభం. ప్రజలిచ్చిన అవకాశాన్ని బాధ్యతగా స్వీకరించాం. కేంద్ర సహకారంతో ఒక్కో ఇటుక పేర్చుతున్నాం. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. 2024లో వైసీపీని ను చిత్తుచిత్తుగా ఓడించాక ఏపీ ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది. ప్రజల్లో అశాంతి పోయింది. ఎవరు ఏం చేస్తారో అనే అలజడి పోయింది. చీకటి తొలగి, భవిష్యత్ పై ఆశలు పెరిగాయి. ఓట్లేసి గెలిపించిన ప్రజల జీవితాలు బాగుచేస్తాం.

### -ప్రతి ఒక్కరికీ సంక్షేమం.
రోడ్లు, మౌలిక సదుపాయాలు, వ్యాపారాలు, పెట్టుబడులు, ఉపాధి, ఉద్యోగాలు, నోటిఫికేషన్లతో అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. 64 లక్షల మందికి రూ.4 వేలు, రూ.6 వేలు, రూ. 10 వేలు, రూ. 15 వేలు పింఛను ఇచ్చే ఏకైక రాష్ట్రం దేశంలో ఏపీనే. ఏటా రూ.33 వేల కోట్లు నేరుగా పేదల సేవలో మొదటి తారీఖున పేదలకు అదిస్తున్నాం. అన్నా క్యాంటీన్లతో పేదల ఆకలి తీరుస్తున్నాం. దీపం పథకంతో కోటి మందికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తాం.ఉచిత ఇసుక, మత్స్యకారుల సేవలో ఆర్థిక సాయం, అర్చకులు, ఇమామ్‌లు, పాస్టర్లకు గౌరవ వేతనాలు పెంచాం. డీఎస్సీ నోటిఫికేషప్ ఇచ్చాం. స్కూళ్లు తెరిచేలోగా తల్లికి వందనం అందిస్తాం. సీమను హార్టికల్చర్ హబ్‌గా తయారుచేయడం, ఏపీలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సాహించడం చేస్తున్నాం. మిరప రైతులకు ఇబ్బంది వస్తే కేంద్రంతో మాట్లాడాం. కోకో రైతులకు ఇబ్బంది వస్తే సబ్సిడీ ఇచ్చాం. సీమలో మామిడి రైతులకు ఇబ్బంది వస్తే ఆదుకుంటున్నాం. పొగాకు రైతులను ఆదుకున్నాం.. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తాం. రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. పారిశ్రామిక వేత్తలతో నమ్మకం కల్పించి పెట్టుబడులు తెస్తున్నాం. 11 నెలల్లో 6 స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డులు పెట్టి 76 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపాం. దీనివల్ల రూ.4 లక్షల 96 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చాము. 4 లక్షల 57 వేల మందికి ఉద్యోగాలు వస్తున్నాయి. రూ.10 లక్షల కోట్ల అప్పులు వారసత్వంగా వచ్చాయి. రూ.లక్షా 20 వేల కోట్ల బిల్లుల పెండింగ్ ఉన్నాయి. టీడీపీ మీద కక్ష గట్టి నీరు చెట్టు, నరేగా వంటి పనులకు బిల్లులు ఇవ్వలేదు. ఐటీ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో వాట్సాప్ గవర్నెన్స్ ,మన మిత్ర తెచ్చాం. ఇదో గేమ్ ఛేంజర్.

### -పహల్గాం మృతులు, వీర సైనికులకు నివాళి
మరోవైపు మహానాడుకు వచ్చిన టీడీపీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు సాంస్కృతిక కార్యక్రమాలు, మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం ఫోటోగ్యాలరీని తిలకించారు. రక్త దాన శిబిరంలో పాల్గొన్నారు. అలాగే సభ ప్రారంభమైన తర్వాతపహల్గాం మృతులకు, ఆపరేషన్ సిందూర్‌లో పోరాడి వీరమరణం పొందిన సైనికులకు సంతాపం తెలుపుతూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అటు తెలుగుదేశం పార్టీలో మరణించిన వారికి కూడా సంతాపాన్ని వ్యక్తం చేశారు.






# రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 27:**
ప్రెస్ అకాడమీ చైర్మన్ గా ఆలపాటి సురేష్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మరియు నంద్యాల జిల్లా అధ్యక్షులు జాషువా, జయప్రకాష్ నారాయణ,లెజెండ్ శ్రీను శుభాకాంక్షలు తెలిపారు.
ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి జాషువా ఆద్వర్యంలో నంద్యాలలోని అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. పాత్రికేయరంగంలో ఎంతో అనుభవం ఉన్న వ్యక్తిని రాష్ట్ర ప్రభుత్వం,సిఎం చంద్ర బాబు ఎంపిక చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.
పాత్రికేయ రంగంలో ఎంతో అనుభవం ఉన్న ఆలెపాటి సురేష్ ను నామినేటెడ్ పదవుల్లో భాగంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నియమించినందుకు ముందుగా సిఎం చంద్ర బాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు..!పాత్రికేయ రంగంలో ఉన్నత ప్రమాణాలను కాపాడడానికి జర్నలిస్టుల సంక్షేమానికి ఆలపాటి సురేష్ కృషి చేస్తారన్న విశ్వాసం ఉందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని ఉన్నటువంటి ప్రత్యేక చట్టాన్ని ఇంప్లిమెంట్ చేయాలని కోరారు.
అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇస్తున్న అక్రిడేషన్ విషయంలో చిన్న,పెద్ద పత్రికలనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడేషన్ వచ్చే విధంగా చూడాలని కోరారు.అలాగే జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు.ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి,ఇండ్లు కట్టించే ఏర్పాటు చేస్తామని సిఎం చంద్ర బాబు హామీ ఇవ్వడం జరిగిందని,దానిని ఆచరణలోకి తీసుకొచ్చే విధంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ సురేష్,ముఖ్య మంత్రితో చర్చించి పాత్రికేయులకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ బాబు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ బాబు,నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రంగా రావు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల ప్రమోషన్ల పై కక్ష్యసాధింపు చర్యలు ఆపండి



**ఆంధ్రప్రగతి నంద్యాల జిల్లా మే 27:**రాష్ట్రం లో విద్యాశాఖలో పరిషత్ ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్ల లో ఎస్సీ ఎస్టీ స్కూల్ అసిస్టెంట్లకు అన్యాయం జరిగిందని జీవో నెంబర్ 2 ప్రకారం రోల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా అన్యాయంగా ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు నిర్వహించాలని చూస్తున్నారని. ఈరోజు 360 మంది స్కూల్ అసిస్టెంట్లను వెరిఫికేషన్ కోసం పిలిచిన విద్యాశాఖ ఎస్సీ, ఎస్టీల గురించి ఎలాంటి ప్రస్తావన చేయకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. 2023లో హెడ్మాస్టర్లు ఎంఈఓ టూలు గా కన్వర్షన్ కావడం జరిగినది. ఆ వెంటనే రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారము ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయ పోస్టులను ఫిలప్ చేయడం కూడా జరిగినది. కానీ ప్రస్తుతం జరుగుతున్న 120 పోస్టుల పదోన్నతులలో ఎస్సీ, ఎస్టీలకు అరే కోసి పూర్తి అయిందని విద్యాశాఖ వర్గాలు నిర్లక్ష్యంగా సమాధానము ఇవ్వడం జరుగుతున్నది. కాబట్టి కూటమి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ పక్షాన నిలబడే ప్రభుత్వం అయినందున వెంటనే ఈ అంశం పైన దృష్టి సారించి ఎంఈఓ 2 పోస్టు వేరే కేటగిరీకి చెందినది అయినందువలన వాటిని కౌంట్ చేయకుండా 120 ప్రధానోపాధ్యాయుల పోస్టుల్లో రూరల్ రిజర్వేషన్ ప్రకారం రావలసిన 25 పోస్టులను ఎస్సీ ఎస్టీ స్కూల్ అసిస్టెంట్లకు కేటాయించి న్యాయం చేయవలసిందిగా డిమాండ్ చేయడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు జీవీ ఉజ్వల్ ,ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడుఎన్ .ఎల్లన్న , రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ హెచ్. రామచంద్ర, ఎస్సీ ఎస్టీ ఫోరం రామాంజనేయులు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నరేష్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ పోరాటంలో రమాబాయి కృషి మరువలేనిది



**ఆంధ్ర ప్రగతి కర్నూలు మే 27:** బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితంలో కానీ ఆయన చేసిన పోరాటంలో కానీ రమాబాయి అంబేద్కర్ కృషి మరువలేనిదని యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. స్థానిక మహిళా ఐక్యవేదిక ప్రధాన కార్యాలయంలో రమాబాయి అంబేద్కర్ 90వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి మరియు పట్నం రాజేశ్వరి లు మాట్లాడుతూ రమాబాయి అంబేద్కర్ తన త్యాగాల పునాదుల మీద బాబా సాహెబ్ అంబేద్కర్ ని ఒక మేరు పర్వతంగా నిలబెట్టిందని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక్కో మెట్టు వెనుక రమాబాయి పంటి బిగువున బిగపట్టిన బాధ తాలూకు గాయాలు ఎన్నో ఉన్నాయని వారు అన్నారు. అంబేద్కర్ గారికి ఎల్లవేళల తోడు ఉంటూ ఎన్నో కష్టాలను అనుభవిస్తూ జీవితం సాగించడం అంటే రమాబాయి ఆత్మస్థైర్యం మనకు అర్థం అవుతుందని వారు తెలిపారు. బాబాసాహెబ్ అంబెద్కర్ ఉన్నత చదువులకోసం లండన్ వెళ్ళినప్పుడు ఎన్నో కష్టాలను అనుభవించి కుటుంబ బాధ్యతలును రమాబాయి ఒక్కరే నేరవేర్చుకుంటూ తన పిల్లలు ఆకలితో, అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయిన సందర్భంలో కూడా ఆమె అంబెద్కర్ కి ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చి ముందుకు నడిపించిన గొప్ప మహిళ అని వారు అన్నారు. అంబేద్కర్ మనకు ఎంత చేశారో అంతే అంబేద్కర్ కు రమాబాయి చేశారన్నది జగమెరిగిన వాస్తవమని వారు అన్నారు. రమాబాయి త్యాగాల నిలువెత్తు రూపము బాబా సాహెబ్ అంబేద్కర్ అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ పాల్గొన్నారు.

## ఇంటి పన్నుల పెంపు సర్వేను వెంటనే నిలిపివేయాలి.




**ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు మే 27:** ఇంటి పన్నుల పెంపు కోసం రాష్ట్రంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్వేను తక్షణమే నిలుపుదల చేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏ.రణధీర్,మాట్లాడుతూ పన్నుల పెంపు కోసం రాష్ట్రంలోని 123 కార్పొరేషన్ లో మున్సిపాలిటీలో నిర్వహించే సర్వేను చట్ట విరుద్ధమైన ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ఏప్రిల్ నుంచి పెంచాలనుకున్న 15% పనులు తగ్గించాలని అనధికార కట్టడాల పేరుతో పేద తరగతి ప్రజల ఇళ్లపై 25 శాతం నుంచి 100% వరకు పెనాల్టీ విధింపు నిబంధనలను ఆపాలని కోరారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఈ ఏడాది కాలంలో రాష్ట్ర ప్రజలపై రు 15485 కోట్ల విద్యుత్ బదులు తో పాటు, పెంచబోయేరు 1500 కోట్ల ఆస్తి పన్నుల బారాలపై ఈనెల 27 నుంచి జరుగుతున్న మహానాడులో ప్రజలపై బాణాలు పడకుండా రద్దు చేస్తూ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ ఒత్తిడి మేరకు గత వైసీపీ ప్రభుత్వ దారిలోనే టిడిపి కూటమి ప్రభుత్వం ప్రయాణిస్తూ విద్యుత్ ఛార్జీలతో పాటు ఇటు ఇంటి పన్నుల బాదులకు పూను కుందని విమర్శించారు. వచ్చే జూన్ నాటికి పన్నులు పెంచి వసూలు చేయకపోతే కమిషనర్లదే బాధ్యత అంటూ మున్సిపల్ శాఖ మంత్రి ఇప్పటికే హెూమం జారీ చేశారని అన్నారు పన్నుల భారాలకు వ్యతిరేకంగా ప్రజలను కలుపుకొని ప్రజా ప్రతినిధులపై ఒత్తిడి తీసుకొచ్చి ఆందోళన సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉదృతం చేస్తామని వారన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు డి రామ్ నాయక్,సద్దాం హుస్సేన్, షేక్ ఇస్మాయిల్, ఏ సురేంద్ర, జి. నాగేశ్వరరావు, వీరన్న, పాతకోట భాస్కర్, జబివుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాల కోసం 2న తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా.

**-జూన్ 2న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ నంద్యాలకు రాక.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా మే 27:**
కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు చొప్పున నివాసయోగ్యమైన ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ జూన్ రెండవ తేదీన నంద్యాల తాహాశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయాలని ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ గారు ముఖ్యఅతిథిగా హాజరవుతారని ఈ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం సాయిబాబా నగర్ లోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఇళ్ల స్థలాల అర్జీదారుల సమావేశం లో జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం గడుస్తున్నా,నేటికీ ఇళ్ల స్థలాలపై స్పష్టత లేదన్నారు. వెంటనే ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయాలన్నారు.పట్టణ ప్రాంతాల్లో ఇల్లులేని నిరుపేదలు అద్దె ఇళ్లలో మగ్గుతున్నారన్నారు. అదేవిధంగా గతంలో టిడిపి ప్రభుత్వం నిర్మించిన టిడ్కో గృహాలు దాదాపుగా 80 శాతం పూర్తి అయినప్పటికీ లబ్ధిదారులకు అప్పగించలేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం టిడ్కో గృహాల నిర్మాణానికి ఒక రూపాయి కూడా కేటాయించని ఫలితంగా కనీస వసతులు లేక టిడ్కో గృహాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న తీరుగా మారాయన్నారు.గతంలో గ్రామ వార్డు సచివాలయలలో ఇచ్చిన అర్జీలపై ప్రశ్నించాలన్నారు. జూన్ 2వ తేదీన జరిగే ధర్నా కార్యక్రమంలో ఇళ్ల స్థలాల అర్జీదారులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు జి లక్ష్మీదేవి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, మహిళా సంఘం నాయకురాలు సుశీలమ్మ, ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు భూమాని శ్రీనివాసులు, డి శ్రీనివాసులు, గోస్పాడు మండల కార్యదర్శి జి హరినాథ్, సహాయ కార్యదర్శి ఎస్ జిలాని భాష ఆదర్శనగర్ శాఖ కార్యదర్శి చాంద్ బాషా బయటి పేట శాఖ కార్యదర్శి సాల మద్దిలేటి చాంద్ బడా శాఖ సహాయ కార్యదర్శి మా భాష సలీం నగర్ శాఖ సహాయ కార్యదర్శి సుబ్బరాయుడు తోపాటు, ఇళ్ల స్థలాల అర్జీదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్యం చర్యలు ముమ్మరంగా చేపట్టండి.

**-సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి. -పిఆర్ వన్ యాప్ లో సరైన వివరాలు నమోదు చేయండి.**

**-స్వచ్ఛంద-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టండి. -యోగాంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి.**

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే, 27:**
గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టి జిల్లాను పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్యం, ఐహెచ్హెచ్ఎల్, సోక్ పిట్స్, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్, చెత్త సంపద తయారీ కేంద్రాలు తదితర అంశాలపై డిఆర్ఈఓ, డిఈఈ, ఎఈ, డిప్యూటీ ఎంపిడిఓలు, ఈఓఆర్డిలు, ఎంఆర్పిలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఇంచార్జి డిపిఓ శివారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, డిపిఆర్పి మంజులవాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఎక్కడపడితే చెత్తాచెదారం పేరుకుపోయిందని పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేపట్టి జిల్లాను పరిశుభ్రంగా ఉండేలా మనసు పెట్టి పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో 24 పర్యాటక కేంద్రాలున్నాయని వాటి పరిసర ప్రాంతాల్లో చెత్తాచెదారం ఉండకుండా పరిశుభ్రత చర్యలు తప్పనిసరిగా ఉండేలా చూడాలన్నారు. ట్యాంకులపైన, ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా ఎంపిడిఓలు, ఈఓఆర్డిలు ఒక చిన్న పిట్ ను తవ్వించి చెత్తంతా ఒకచోట చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి గ్రామాల్లో ట్యాంకులను పరిశుభ్రం చేసి తదుపరి పరిశుభ్రం చేయాల్సిన తేదీని కూడా ట్యాంకుపై వ్రాయాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ట్యాంకు క్లీనింగ్ రిజిస్టరు కూడా నిర్వహించి చుట్టుపక్కల ఉన్న ప్రజలచే సంతకాలు చేయించాలన్నారు. నీటిని ఎప్పటికపుడు క్లోరినేషన్ చేయాలని జిల్లాలో 20 నుండి 120 కిఎల్ సామర్థ్యం ఉన్న ట్యాంకులు ఉన్నాయని, అవసరాన్ని బట్టి నీటిలో ఎంతమేరకు బ్లీచింగ్ పౌడర్ కలపాలన్నది కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో నీటి పరీక్ష కిట్లు తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. నీటి ప్రవాహం చుట్టూ చెత్తచెదారం ఉండకుండా చూడాలన్నారు. వర్షాకాలంలో



డయేరియాను నివారించడానికి గాను ఇన్టెన్ క్లోరినేషన్ తప్పనిసరిగా అందించాలన్నారు. ఒక్కసారి విరోచనాలు అయినా కూడా దగ్గరలోని పిహెచ్సి/సిహెచ్సి చేర్పించి చికిత్స అందించాలన్నారు. వర్షాకాలం ఆరంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముమ్మర చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వ్యక్తిగత మరుగుదొడ్లు 1971 మంజూరు చేసామని అందులో ఇంకా 930 పెండింగ్ లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఈఓఆర్డిలు, ఎంఆర్పిలను కలెక్టర్ ఆదేశించారు.సోక్ పిట్స్ కు సంబంధించి పెండింగ్ ఉన్న నిర్మాణాలను పూర్తి చేయాలని చాగలమర్రి, మిడ్తూరు మండలాల్లో ఎక్కువగా అనుమతలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ కు సంబంధించి కొత్తగా బిసి వసతి గృహాలకు 27, సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు 28, ఇతర పర్యాటక ప్రాంతాల్లో 8 మంజూరు చేయడం జరిగిందని వాటిని నాణ్యతతో నిర్మించాలన్నారు. వ్యక్తిగత సోక్ పిట్స్ కు సంబంధించి 5,777 కేటాయించడం జరిగిందని అందులో 2,223 నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని పెండింగ్ ఉన్న వాటిని కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. వాటర్ క్వాలిటీ రిజెక్టేడ్ రికార్డ్స్ కు సంబంధించి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఎంఎల్హెచ్పి లాగిన్ లో వచ్చిన వివరాలను సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు పూర్తి చేసేలా చూడాలన్నారు. అదే విధంగా ఈఓఆర్డిలు ఒక గ్రామాన్ని తనిఖీ చేసి మరుసటి సమావేశం నాటికి పిఆర్ వన్ యాప్ లో వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంటింటి చెత్త సేకరణపై మార్చి, ఏప్రిల్ మాసంలో సిఎం కార్యాలయం నుండి వచ్చిన నివేదిక ఆధారంగా కొత్తపల్లి, బనగానపల్లె, ప్యాపిలి, మిడ్తూరు తక్కువ శాతం సేకరిస్తున్నాయని మరుసటి సమావేశం నాటికి పురోగతి లేకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ ఈఓఆర్డిలను హెచ్చరించారు. క్లాప్ మిత్రాలు తెస్తున్న తడి, పొడి చెత్త వివరాలను సక్రమంగా నమోదు చేయాలన్నారు. చెత్త సంపద తయారీ కేంద్రాలకు సంబంధించి ఇప్పటి వరకు 68 స్థలాలు గుర్తించాలని సదరు విషయాన్ని తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. పత్రికల్లో వచ్చే ప్రతికూల అంశాలపై అధికారులు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.
స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్రకు సంబంధించి జిల్లాలో ఇప్పటివరకు ప్రతి నెల నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు సేకరించి ప్రతి సచివాలయం, మండల కార్యాలయాలలో గోడకు థీమ్ ల ప్రకారం ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని ఈఓఆర్డీలను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జూన్ నెలలో నీరు-మీరు అనే కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ శాఖ ఆధ్వర్యంలో పల్లె పుష్కరిణి అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అందుకు స్థానికంగా ఉన్న ట్యాంకులను పరిశుభ్రం చేయడంతో పాటు చెరువుగట్లను బలోపేతం చేసి పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలన్నారు. యోగాంధ్రాకు సంబంధించి జూన్ 16వ తేదీన ప్రభుత్వ ఉద్యోగులు అందరూ కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలన్నారు. అందుకు అవసరమైన శిక్షణను ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఉద్యోగులందరూ తప్పనిసరిగా యోగాంధ్ర యాప్ లో రిజిస్టర్ కావాలని కలెక్టర్ ఈఓఆర్డిలను ఆదేశించారు.
అనంతరం పిఆర్ వన్ యాప్ ను ఓపెన్ చేసి అందులో ఈఓఆర్డిలు నమోదు చేయాల్సిన అంశాలపై కలెక్టర్ పరిశీలించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక


# మహనీయులను, శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు సమాజసేవలో భాగస్వాములు కావాలి.

**-సామాజిక వేత్త డోన్ పి.మహమ్మద్ రఫి.**

ఆంధ్ర ప్రగతి డోన్ మే 27:
మే 27 న క్షయ వ్యాధికి కారణమైన మైకోబాక్టీరియా టూబర్ క్యూలాసిస్ ని కనుగొన్న శాస్త్రవేత్త డాక్టర్ రాబర్ట్ కోచ్ వర్ధంతి మరియు సంఘ సంస్కరణలకు ఆద్యుడు కందుకూరి వీరేశలింగం వర్ధంతి సందర్భంగాడోన్ పట్టణంలో సామాజిక వేత్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యం లో మే 27 న క్షయ వ్యాధికి కారణమైన మైకోబాక్టీరియా టూబర్ క్యూలాసిస్ ని కనుగొన్న శాస్త్రవేత్త డాక్టర్ శ్రీ రాబర్ట్ కోచ్ వర్ధంతి మరియుసంఘ సంస్కరణలకు ఆద్యుడు శ్రీ కందుకూరి వీరేశలింగం వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటాలకు పూలమాల వేసి ఘణంగా నివాళ్ళు అర్పించారు. వారిని స్మరించుకున్నారుఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ..
మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.1) డాక్టర్ శ్రీ రాబర్ట్ కోచ్ 11 డిసెంబర్ 1843 లో జన్మించారు.ఈయన జర్మనీకి చెందిన ప్రపంచ ప్రసిద్ధ వైద్యుడు మరియు శాస్త్రవేత్త. ఇతడు ఆంత్రాక్స్ వ్యాధికారకమైన



బాసిల్లస్ఆంత్రసిస్ను (1877), క్షయ వ్యాధి కారకమైన మైకోబాక్టీరియాను (1882) మరియు కలరా వ్యాధి కారకమైన విబ్రియో కలరాను (1883) తొలిసారిగా గుర్తించాడు. క్షయ వ్యాధికి సంబంధించినదానిపై 1905లోవైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతి పొందాడు. ఈయన మే 27 - 1910 లో స్వర్గస్తులైనారు. విధ్యార్థులు, యువత ఇలాంటి శాస్త్రవేత్తలను అనుసరించి వారి అడుగుజాడల్లో నడుస్తూ అనేక పరిశోధనలు చేసి దేశానికి సేవ చెయ్యాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.2) శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు గారు 1848 ఏప్రిల్ 16 జన్మించారు. గొప్ప సంఘ సంస్కర్త తెలుగు జాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి. సాహితీ వ్యాసంగంలోను కృషి చేసిన కందుకూరి బహుముఖ ప్రజ్ఞాశాలి. తెలుగు జాతికి నవయుగ వైతాళికుడు. వీరేశలింగం స్త్రీవిద్యకై ఉద్యమించి ప్రచారం చెయ్యడమే కాక, బాలికల కొరకు పాఠశాలలను ప్రారంభించాడు.మగపిల్లలతో ఆడపిల్లలు కలిసి చదువుకునే సహ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాడు కూడా. వారికి ఉచితంగా చదువు చెప్పడంతో బాటు, పుస్తకాలు, పలకా బలపాలు కొనిచ్చేవాడు. అప్పటి సమాజంలో బాల్యంలోనే ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేసేవారు. కాపురాలకు పోకముందే భర్తలు చనిపోయి వితంతువులై, అనేక కష్టనష్టాలు ఎదుర్కొనే వారు. దీనిని రూపుమాపేందుకు వితంతు పునర్వివాహాలు జరిపించాలని ప్రచారం చేయటమే కాకుండా ఎన్ని కష్టాలెదురైన ఆచరణలో పెట్టాడు.మూఢ విశ్వాసాలు, సనాతనాచారాలపై ఆయన జరిపిన పోరాటము చిరస్మరణీయమైనది.వీరేశలింగం గారు మే 27 - 1919 స్వర్గస్తులైనారు. ఇలాంటి మహానుభావులను స్మరించుకుంటు వారి అడుగుజాడలల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

# ప్రతి మండలంలో దూదేకుల కమిటీలను విస్తరించాలి.

**-రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ బాబన్. -దూదేకుల జిల్లా స్థాయి సమావేశం విజయవంతం.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 27:**
నంద్యాల వాసవి స్కూల్ నందు జరిగిన నూర్ భాషా దూదేకుల నంద్యాల జిల్లా సమావేశం విజయవంతంగా ముగిసినదని జిల్లా అధ్యక్షులు శ్రీ వాసవి దస్తగిరి తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రగౌరవఅధ్యక్షులు డాక్టర్ బాబన్, రాష్ట్ర కమిటీ ట్రెజరర్ డాక్టర్ దస్తగిరి ముఖ్య అతిథులుగాహాజరయ్యారు . ఈ సమావేశానికి నంద్యాల జిల్లా అన్ని మండలాల కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబన్ మాట్లాడుతూ జిల్లాలో దూదేకుల సంఘం బలోపేతం కావాలంటే అన్ని మండలాలకు కమిటీలు ఏర్పడి పటిష్టం కావాలని తెలిపారు అలాగే వాసవి దస్తగిరి మాట్లాడుతూ దూదేకుల కులస్తులలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ నందు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పారితోషకము అందించి వారిని ప్రోత్సహించాలని అలాగే ఇంతవరకు ఏర్పడనీ కమిటీలను త్వరలో ఏర్పాటు చేస్తామని తెలపడం అయినది డాక్టర్ పర్ల దస్తగిరి గారు మాట్లాడుతూ మన సంఘం అభివృద్ధి చెందాలంటే ఎలాంటి విమర్శలకు లోను కాకుండా విమర్శించిన అవి పట్టించుకోకుండా సంఘం కోసం పనిచేయాలని అప్పుడే సంఘం అభివృద్ధి దశలో వెళ్తుంది అని తెలపడం అయినది. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయురాలు వసుమతి మాట్లాడుతూ సంఘ



అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని సభముఖంగా తెలపడం అయినది అలాగే పట్టణ కమిటీ అధ్యక్షులు షేక్షావలి మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు తన వంతుగా 15 మందికి తగిన బహుమతిగా పారితోషకం అందిస్తానని తెల్పడమైనది మరియు వెస్టంట్ టైలర్ దస్తగిరి గారు మాట్లాడుతూ తాను కూడా పిల్లల అభ్యున్నతి కోరుతూ మన సంఘంలో ఉత్తమ ఫలితాలు సాధించిన పదిమంది పిల్లలకు పారితోషకం అందిస్తానని తెలిపాడు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సెక్రటరీ దస్తగిరి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో కమిటీలను బలోపేతం చేస్తామని తెలపడం అయినది అలాగే ట్రెజరర్ హుస్సేనప్ప మరియు పట్టణ కమిటీ సెక్రటరీ ఆదాము మరియు ట్రెజరర్ సోమశేఖర్ యూత్ కమిటీ అధ్యక్షులు గబ్బర్ దస్తగిరి బేతంచెర్ల ఇబ్రహీం దస్తగిరి, డోన్ రెహమాన్, ఆళ్లగడ్డ కాసిం, ఉయ్యాలవాడ బాబు, చాగలమర్రి బ్రహ్మయ్య, ఆత్మకూరు మస్తానయ్య మరియు అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు పాల్గొని సభను విజయవంతం చేయడమైనది.

# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా.

**-గ్రామాలలో ప్రజల మధ్య ఐక్యత కొరకు అవగాహన కార్యక్రమాలు.**

**-రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు.... ఫేస్ వాష్ అండ్ గో ప్రోగ్రాం నిర్వహణ.**

**-ఎన్ఫోర్స్మెంట్ వర్క్ లో భాగంగా విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎస్పీ.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ మే 27:**

నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు ఎన్ఫోర్స్మెంట్ వర్క్ లో భాగంగా జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా నేరాలు నియంత్రించుటకు శాంతి భద్రతల పరిరక్షణకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులు వారి వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో వాహనాల తనిఖీలు నిర్వహించారు.అనుమానితులను విచారించి వారి వేలిముద్రాలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పోలీస్ అధికారులు మరియు %జజూ% టీం బృందాలు పరిశీలించడం జరుగుతుంది.గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి గొడవలకు అల్లర్లకు దూరంగా ఉండి ఐకమత్యంతో జీవించాలని ఏదైనా సమస్య ఉంటే ముందుగా పోలీసు వారిని సంప్రదించాలని అవగాహన కల్పించడంతోపాటు మహిళలపై జరుగుతున్న నేరాల, సైబర్ క్రైమ్ నేరాలు మొదలగు వాటిపై అవగాహన కల్పించడం జరుగుతుంది. ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. హైవేలలో ప్రమాదాల నివారణకు బారికేట్స్ ఏర్పాటు చేయడంతో పాటు తెల్లవారుజామున ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు.సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు.పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు.రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై తీసుకునే చర్యలలో భాగంగా జరిమానాలు విధించడం జరిగింది.

# మానవజాతి మనుగడకు శ్రీమద్రామాయణం ఎంతో అవసరం.

**-డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే.**

**-బ్రాహ్మణకొట్కూరు నందు ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు.**

**ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు మే 27:**
మానవజాతి మనుగడకు శ్రీమద్రామాయణ ఆవస్యకత ఎంతో ఉన్నదని, నాటికీ నేటికీ, యావత్ సమాజాన్ని ప్రభావితం చేసిన, చేస్తూఉన్న గ్రంధరాజం శ్రీమద్రామాయణమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో నందికొట్కూరు మండలం, బ్రాహ్మణకొట్కూరు గ్రామంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం నందు ధార్మిక కార్యక్రమాలను వారు ప్రారంభించారు.



తదనంతరం తెలుగు పండితులు గరుడాద్రి వనజ కుమారి శ్రీమద్రామాయణంలోని వివిధ పాత్రలను గురించి సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం నిర్వాహకులు డేగ శ్రీనివాసులు, శ్రీ రామకృష్ణ సేవా ఆశ్రమం నిర్వాహకులు యం.తిరుమలయ్య, కృష్ణాచారి, శంకరాచారి, జనార్ధనాచారి, మఠం సేవసేవకులు డి. ఆదినారాయణ, నరేశ్ బాబు, గోవర్ధనమ్మతో పాటు స్థానిక భక్త సమాజం పాల్గొన్నది.

# ఆస్తి,ఇంటి పన్నులు పెంపు రద్దు చేయాలి

**-సీపీఎం ఆధ్వర్యంలో జీవో కాఫీ దగ్ధం.**




**ఆంధ్ర ప్రగతి డోన్ మే 27:** ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలపై ఎటువంటి భారాలు మోపమని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలపై అనునిత్యం అనేక చార్జీలు,పన్నులు పెంచుతూ మోయలేని భారాలు మోపుతున్నారని ఇది చాలదన్నట్లు మున్సిపాలిటీ%డ% కార్పొరేషన్ పట్టణ కేంద్రాలలో నివసిస్తున్న పేద ప్రజలపై అదనపు భారం వేసేందుకు 20 శాతం ఆస్తి,పన్నులు పెంచుతూ జీవో విడుదల చేయడం చాలా దుర్మార్గమని సిపిఎం పట్టణ కార్యదర్శి నక్కీ శ్రీకాంత్,సిపిఎం పట్టణ, మండల నాయకులు శివరాం,భాస్కర్ రెడ్డి,చిన్న రహిమాన్,రామాంజనేయులు, నాగమద్దయ్య ఆరోపించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణ ప్రాంతాలోని ప్రజలపై గుడిబండ మోపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి,ఇంటి పన్నులు పెంచుతూ విడుదల చేసిన జీవో కాపీని దగ్ధం చేసి నిరసన తెలియజేయడం జరిగింది.

# సెప్టెంబర్ 15 వరకు ఐటీఆర్ గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, **మే 27ఆంధ్ర ప్రగతి**ఆదాయపు పన్ను రిటర్నుల దాఖలుపై ఐటీ విభాగం కీలక నిర్ణయం తీసుకుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పన్ను రిటర్నుల దాఖలు తుది గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగించినట్లు వెల్లడించింది. ఈ మేరకు ఐటీ- విభాగం కీలక ప్రకటన జారీ చేసింది. నిజానికి 2024-25 ఆదాయపు పన్ను దాఖలు చేసే తుది గడువు ఈ ఏడాది జులై 31తో ముగియనుంది. ఆ గడువును ఐటీ విభాగం తాజాగా సెప్టెంబర్ 15 వరకు పెంచింది. ఐటీఆర్ ఫారాల నోటిఫికేషన్ జారీ ఆలస్యం అయిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు- ఐటీ- విభాగం తెలిపింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి నోటిఫై చేసిన ఐటీ-ఆర్ ఫారాల్లో చేపట్టిన మార్పులకు అనుగుణంగా సిస్టమ్ను సిద్ధం చేయడానికి కొంత సమయం పడుతుందని, ఈ క్రమంలో ఎలాంటి అవాంతరాలు ఎదురు కాకుండా రిటర్నులు ఫైల్ చేయడం కోసం జులై 31తో ముగియనున్న గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగిస్తున్నట్టు- ఆదాయపు పన్ను శాఖ వెల్లడించింది.

# ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉన్న నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు

**.. పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకున్న గొప్ప నాయకుడు నారా లోకేష్**

**.. కడప మహానాడులో పేర్కొన్న మంత్రి టి.జి భరత్**



సీఎం చంద్రబాబు నాయుడు లాంటి నాయకత్వం ఉండటం మన అదృష్టమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కడపలో జరిగిన మహానాడు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. టీజీ భరత్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అంటే ఒక పెద్ద బ్రాండ్. దేశ విదేశాల్లో ఆయన గురించి ఎంతో మంది గొప్పగా చెప్పుకుంటారు. అలాంటి వ్యక్తి సీఎంగా ఉండటం ఏపీ ప్రజలకు గొప్ప వరం. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేసేటప్పుడు వారం తర్వాత పాదయాత్ర ఉండదు అన్నారు.. కానీ పట్టుదలతో దాదాపు 3 వేల కి.మీ. పైగా ఆయన పాదయాత్ర చేశారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ఎంతో నేర్చుకున్నారు. వారి కష్టాలు తెలుసుకొని వాటి పరిష్కారానికి ఇప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల పారిశ్రామిక వేత్తలు ఎంత బాధపడ్డారో అందరికీ తెలుసు. నేడు టీడీపీ ప్రభుత్వం వచ్చాక స్వాతంత్ర్యం వచ్చిందని పారిశ్రామికవేత్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రూ.9.40 లక్షల కోట్ల పెట్టుబడులు ఈ ఏడాదిలో మనం సాధించాం. రానున్న నాలుగేళ్లలో భారీగా పెట్టుబడులు తీసుకొస్తాం. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారికి అన్నివిధాలా ప్రోత్సహించి త్వరగా అనుమతులు మంజూరు చేసేందుకు కృషి చేస్తున్నాం. ఎన్నికల్లో మాటిచ్చిన విధంగా ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతామని మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు.

# అవమానించిన చోటనుంచే జైత్రయాత్ర చేశారు.!

## -మీలాంటి కార్యకర్తలే మాకు స్ఫూర్తిగా నిలిచారు.!

## -ఉత్తరాంధ్ర సైకిల్ యాత్రికులకు లోకేష్ అభినందన.

ఆంధ్ర ప్రగతి కడప మే 27:



అవమానించిన చోటే సైకిల్ పై జైత్రయాత్ర చేసిన మీలాంటి పసుపు సైనికులే మాకు స్ఫూర్తి, ప్రతిపక్షంలో ఉండగా అధినేతకు అండగా మీలాంటి వారు అందించిన సంఘీభావంవల్లే గత ఎన్నికల్లో విజయఢంకా మోగించామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ ఎచ్చెర్ల నియోజకవర్గానికి చెందిన కార్యకర్తలను అభినందించారు. గత ప్రభుత్వంలో పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆయనకు సంఘీభావంగా 2023 అక్టోబర్ 2న ఎచ్చెర్ల నియోజకవర్గానికి చెందిన నిద్రవెంగి రామకృష్ణ, చిల్లా రామసూరి, నిద్రవెంగి ఆదినారాయణ, బోయ పెంటారెడ్డి, ఎన్. సుందర్ రావు, సరగడ రమేష్ అనే కార్యకర్తలు ఎచ్చెర్ల నుంచి కుప్పం వరకు సైకిల్ యాత్ర ప్రారంభించారు. సైకిల్ యాత్ర పుంగనూరు నియోజకవర్గం సుదాలమెట్టకు చేరుకున్న సమయంలో 2023 అక్టోబర్ 20న వైసిపికి చెందిన చెంగలాపు సూరి, మరికొందరు అతడి అనుచరులు టిడిపి కార్యకర్తలను చొక్కాలు విప్పించి తీవ్రంగా అవమానించి అడ్డుకున్నారు. ఆనాటి వైసిపి నాయకుల ఆ అరాచక పర్వం రాష్ట్రవ్యాప్తంగా సంచలనమై సోషల్ మీడియాలో వైరల్ అయింది అయితే పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఎక్కడైతే యాత్ర నిలిపివేశారో అక్కడి నుంచి ఆ ఆరుగురు టిడిపి కార్యకర్తలు సోమవారం సైకిల్ పై జైత్రయాత్ర ప్రారంభించి కడప మహానాడుకు చేరుకున్నారు. విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు నేతృత్వంలో ఆ కార్యకర్తలు మంగళవారం సాయంత్రం కడప మహానాడు ప్రాంగణంలో యువనేత నారా లోకేష్ ను కలిశారు. ఈ సందర్భంగా యువనేత లోకేష్ వారిని అభినందిస్తూ... అరాచకపాలనపై మీవంటి వారు ధైర్యంగా గళమెత్తడం వల్లే గత ఎన్నికల్లో వైసిపికి ప్రజలు బుద్ధిచెప్పారని అన్నారు. కార్యకర్తలకు ఎటువంటి కష్టమొచ్చినా తాను అండగా ఉంటానని యువనేత లోకేష్ భరోసా ఇచ్చారు. లోకేషన్న ఇచ్చిన భరోసా తమకు కొండంత ధైర్యాన్నిచ్చిందని, భవిష్యత్తులో పార్టీకోసం మరింత ఉత్సాహంతో పనిచేస్తామని సైకిల్ యాత్రీకులు సంతోషం వ్యక్తంచేశారు.

# ప్రపంచ ప్రామాణికంగా భారత స్టాండర్డ్

**అమరావతి మే 27ఆంధ్ర ప్రగతి**



భారతదేశంలో అమలవుతున్న ప్రమాణాలు ఇప్పుడు అంతర్జాతీయంగా ప్రామాణికంగా నిలుస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. దేశంలో నాణ్యత పరిరక్షణ, వినియోగదారుల హక్కుల పరిరక్షణలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) కీలక పాత్ర పోషిస్తోందని ఆయన కొనియాడారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అధ్యక్షతన మంగళవారం ఢిల్లీలో జరిగిన బీఐఎస్ 9వ పాలక మండలి సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో నాణ్యమైన మౌలిక సదుపాయాలను ప్రోత్సహించడంలో బీఐఎస్ అద్భుతంగా పనిచేస్తోందని ప్రశంసించారు. 2014-15 సంవత్సరంలో భారతదేశంలో కేవలం 2,000 ప్రమాణాలు మాత్రమే ఉండగా, 2025 నాటికి ఆ సంఖ్య 23,000లకు చేరిందని గుర్తుచేశారు. భవిష్యత్తులో ఈ ప్రమాణాల సంఖ్యను 55,000 వరకు పెంచడమే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. భారత్ రూపొందించిన ప్రమాణాలలో 95 శాతం అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సమన్వయం (హార్మొనైజ్డ్) చేయబడ్డాయని, దీంతో భారత స్టాండర్డ్‌లు ఇప్పుడు ప్రపంచ ప్రామాణికంగా మారుతున్నాయని మంత్రి మనోహర్ పేర్కొన్నారు. బంగారం హాల్‌మార్కింగ్ విషయంలో దేశం గణనీయమైన అభివృద్ధి సాధించిందని తెలిపారు. ఇప్పటివరకు దేశంలోని 371 జిల్లాల్లో బంగారం హాల్‌మార్కింగ్ విధానం అమలులో ఉందని, దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలోనూ హాల్‌మార్కింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. త్వరలోనే బులియన్ (బంగారు కడ్డీలు) హాల్‌మార్కింగ్‌ను కూడా ప్రారంభించనున్నట్లు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. అదేవిధంగా, వెండి ఆభరణాల హాల్‌మార్కింగ్‌కు సంబంధించి విధాన నిర్ణయం తీసుకోవాల్సి ఉందని, దీనిపై కూడా త్వరలో కేంద్ర ప్రభుత్వం ఒక విధాన ప్రకటన చేస్తుందని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. భారతదేశంలో ప్రమాణాల పరిరక్షణ, నాణ్యత నియంత్రణ, వినియోగదారుల న్యాయ హక్కుల పరిరక్షణలో బీఐఎస్ పోషిస్తున్న పాత్ర స్పష్టంగా కనిపిస్తోందని నాదెండ్ల మనోహర్ అన్నారు.

# నన్ను కెలకొద్దు.. ఇరిటేట్ చేయొద్దు..!

## -మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

**అమరావతి మే 27ఆంధ్ర ప్రగతి**





వైసీపీ అధినేత జగన్ కు అత్యంత సన్నిహితుడిగా ఉన్న విజయసాయిరెడ్డిపై జగన్ సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. చంద్రబాబుకు లొంగిపోయిన మరో వ్యక్తి విజయ సాయిరెడ్డి అని జగన్ ఆరోపణలు చేశారు.

ఆయనకు రాజ్యసభ సభ్యుడిగా 3 ఏళ్ల పదవీ కాలం ఇంకా మిగిలి ఉండగా.. చంద్రబాబు కూటమికి మేలు చేసేందుకే రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారని విమర్శించారు. అయితే తాజాగా జగన్ వ్యాఖ్యలకు విజయసాయిరెడ్డి కౌంటర్ ఇచ్చారు.

నేను మౌనంగా ఉండడం వైయస్సార్ సీపీలో కోటరీకి నచ్చటం లేదు. అందుకే నాపై వైఎస్సీపీ సోషల్ మీడియాలో అబద్దపు పోస్టులు పెట్టారు. నన్ను కెలకటం మరియు ఇరిటేట్ చేయటం వల్ల నేను తప్పనిసరి పరిస్థితుల్లో రియాక్ట్ అవుతున్నాను. నా రియాక్షన్ వల్ల జగన్ కి నష్టం కలగాలని నమ్ముతున్నవారే నన్ను రెచ్చగొట్టే పనిలో ఉన్నారు. రాజకీయ అనుభవం లేని ఈ కోటరీ అనాలోచిత చర్యల వల్ల పార్టీలో నంబర్ 2 ప్రాధాన్యత కావాలనుకుంటున్న వారికి ప్రయోజనం ఉండవచ్చేమో కానీ జగన్ కి ఎలాంటి ప్రయోజనం ఉండదు. నాకు సంబంధం లేని స్కాముల్లో మరోసారి నన్ను బలి పశువును చేద్దాం అని కోటరి నిర్ణయించుకున్నందున, నన్ను అంతకు ముందు నుంచి 4 ఏళ్ళుగా అవమానిస్తున్నందున, లేని అభాండాల్ని నా నెత్తిన మరోసారి వేసుకోలేక బయటకు వచ్చాను. 2011 లో 21 కేసులు పైన వేసుకున్న నేను 2025 లో కూడా జగన్ గారే అడిగి ఉంటే (కోటరీ ద్వారా రుద్దే ప్రయత్నం చేయకుండా) సంబంధం లేకున్నా భాధ్యత తీసుకుని ఉండేవాడినేమో. కోటరీ వారే నాకు వెన్నుపోటు పొడిచారు. 3 తరాలుగా అ కుటుంబానికి సేవచేసిన నన్ను కోటరీ మాటలు నమ్మి జగన్ గారు పక్కన పెట్టారు. ఎవరో కోటరీ చేసిన నేరాలను తన నెత్తిన వేసుకుంటే సాయిరెడ్డి మంచోడు, అలా చేయకుంటే చెడ్డవాడు అవుతాడా? అలా చేయకుంటే వెన్నుపోటు దారుడు అవుతాడా? అలా చేయకుంటే టీడీపీకి అమ్ముడు పోయిన మనిషి అవుతాడా ?

అవును.. నేను ఘట్టమనేని ఆది శేషగిరిరావు ఇంటికి వెళ్ళా నాకు స్వర్గీయ కృష్ణ గారి కుటుంబానికి రెండు దశాబ్దాల అనుబంధం. అందరూ నా కుమార్తె వివాహానికి వచ్చారు. అదే సమయం లో టీడీ జనార్ధన్, వారి ఇంటికి వస్తున్న విషయం నాకు తెలియదు. మా ఇద్దరి మధ్య ఎలాంటి చర్చలు జరగలేదు. నేను ఈ జన్మకు టీడీపీలో చేరటం లేదని ముందే చెప్పా. కలవాలని అనుకుంటే బహిరంగంగానే నారా లోకేష్ గారిని, చంద్రబాబుగారినే కలుస్తాకానీ వేరేవాళ్ళతో ఎందుకు చర్చిస్తాను. వారు గతంలో రాజకీయ ప్రత్యర్థులు. ఇప్పుడు కాదు. ఎందుకంటే ఇప్పుడు నేను రాజకీయాల్లో లేను. లిక్కర్ స్కామ్ లేదని జగన్ అంటుంటే, ఆ స్కాం రహస్యాలు టీడీపీతో మాట్లాడటానికి నేను ఆ పార్టీ నాయకుల్ని కలిశా అని జగన్ కోటరీ అంటున్నారు. మరి, స్కామ్ లేనప్పుడు, నేను ఏం చర్చిస్తాను. స్కాం గురించి సిట్ విచారణలో ఏ 1 గురించి చెప్పానే కానీ వేరే ఎవ్వరిని నేను ప్రస్తావించలేదు.

మరోవైపు విజయసాయిరెడ్డి టీడీపీ నేతలతో సీక్రెట్ గా సమావేశమవుతున్నారనే ఆరోపణలపైనా ఆయన స్పందించారు. తాను ఘట్టమనేని ఆది శేషగిరిరావు ఇంటికి వెళ్లానని.. ఆ సమయంలోనే టీడీపీ నేత టీడీ జనార్ధన్ అక్కడకు వచ్చారని.. ఆయన వస్తున్న విషయం తనకు తెలియదన్నారు. తమ మధ్య ఎలాంటి రాజకీయ చర్చలు జరగలేదని క్లారిటీ ఇచ్చారు.

# కెసిఆర్ డైరెక్షన్‌లోనే కవిత కొత్త పార్టీ

## జూన్ 2న కవిత కొత్త పార్టీ -షర్మిల లాగేపాదయాత్రకు సన్నాహాలు -బిజెపి ఎంపి రఘునంద్ రావు సంచలన వ్యాఖ్యలు

మెదక్, **మే 27ఆంధ్ర ప్రగతి**




తెలంగాణలో ఎమ్మెల్సీ కవిత పాదయాత్ర చేస్తారని, అలాగే జూన్ 2న కొత్త పార్టీ ప్రకటన చేస్తారని మెదక్ ఎంపి రఘునందన్ రావు తెలిపారు. జూన్ 2న కవిత కొత్త పార్టీ రాబోతుందని, పార్టీ పెట్టి షర్మిల తరహాలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేయనుందని అన్నారు. తుఫ్రాన్ లో రఘునందన్ రావు పర్యటించారు. ఆయన మిడియాతో మాట్లాడుతూ.. బిఆర్ఎస్ లో జరుగుతున్న పరిణామాలపై జోస్యం చెప్పారు. మాజీ సిఎం కెసిఆరే కవితతో పార్టీ పెట్టిస్తున్నారని అన్నారు. తండ్రి, కుమార్తె మధ్య మధ్యవర్తులెందుకని ప్రశ్నించారు. కవిత గెలిచినప్పుడు కెసిఆర్ దేవుడయ్యారని, ఇప్పుడు దెయ్యం ఎలా అయ్యారని విమర్శించారు. దెయ్యాల మధ్య పదేళ్ల రాజకీయం ఎందుకని రఘునందన్ ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనమైంది. ఈ లేఖపై ఇప్పటికే అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ నేతలు తమదైన శైలిలో వ్యంగ్య బాణాలు సంధిస్తున్నారు. అలాంటి వేళ మెదక్ ఎంపీ , బీజేపీ నేత రఘునందన్ రావు మరోసారి స్పందించారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తండ్రి, కుమార్తెల మధ్య మధ్యవర్తులెందుకని ఆయన సూటిగా ప్రశ్నించారు. జూన్ 2వ తేదీన కవిత కొత్త పార్టీ రాబోతోందని ఆయన జోస్యం చెప్పారు. అనంతరం తెలంగాణలో కవిత పాదయాత్ర చేస్తారని ప్రకటించారు. కవిత గెలిచినప్పుడు కేసీఆర్ దేవుడయ్యారని.. మరి ఇప్పుడు దెయ్యం ఎలా అయ్యారంటూ ఎంపీ రఘునందన్ సందేహం వ్యక్తం చేశారు. ఏప్రిల్ 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ వరంగల్‌లో నిర్వహించారు. ఈ సభకు పార్టీ నేతలతోపాటు- కార్యకర్తలంతా భారీగా తరలి వచ్చారు. అనంతరం ఈ సభలో తన తండ్రి కేసీఆర్ ప్రసంగంతోపాటు- కొన్ని అంశాలతో కూడిన లేఖను ఆయనకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రాశారు. అయితే ఈ లేఖ ఇటీవల సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ లేఖను లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్, బీజేపీ అగ్రనేతలు తమదైన శైలిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ఆ తర్వాత కేసీఆర్‌తో ఆ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ వరుసగా సమావేశమవుతున్నారు. మరోవైపు.. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా మేడిగడ్డ రిజర్వాయర్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ ఎదుట హాజరుకావాలంటూ కేసీఆర్‌తోపాటు- హరీష్ రావు, ఈటల రాజందర్‌లకు నోటీసులు జారీ అయ్యాయి. జూన్ 5వ తేదీన కమిషన్ ఎదుట హాజరు కావాలంటూ బీఆర్ఎస్ చీఫ్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ టాపిక్ డైవర్షన్ కోసమే ఈ లెటర్ పాలిటిక్స్ అనే ఓ చర్చ సైతం రాష్ట్రంలో కొనసాగుతోంది.

# యువతే టార్గెట్‌గా 'సైబర్' రాకెట్



విదేశీ ఉద్యోగాల పేరున మోసాలు ఎన్నో సాగుతున్నాయి. ఈ ఉచ్చులోపడి వేలాది మంది విదేశాల్లో చిక్కుకుని నానాఅవస్థలు పడుతున్నారు. అక్కడ హింసలను భరించి వెట్టిచాకిరీ చేస్తున్నారు. ఇటువంటి సైబర్ బానిసత్వంలో బాధితులైన వారిని కేంద్ర ప్రభుత్వం రక్షించడానికి అనేక చర్యలు తీసుకుంటోంది. అయినాసరే చాపకింద నీరులా ఈ సైబర్ బానిసత్వ రాకెట్ అంతర్జాతీయ స్థాయిలో థాయిలాండ్, బ్యాంకాక్, మయన్మార్ వంటి దేశాల్లో సాగుతుండడం విశేషం. బ్యాంకాక్‌లో మంచి ఉద్యోగం వస్తుందని, ప్రతినెలా లక్ష రూపాయలు వస్తాయని ఏజెంట్లు ఆశ చూపించడంతో తెలంగాణకు చెందిన కొంతమంది యువకులు దగాపడ్డారు. మయన్మార్ కేంద్రంగా సైబర్ ఫ్రాడ్ కేఫ్‌లో బందీలుగామారి బలవంతంగా సైబర్ వెట్టి చాకిరీకి గురవుతున్న 2000 మందికి ఇటీవల కేంద్రం చొరవతో విముక్తి లభించడం విశేషం. బాధితుల కథనం ప్రకారం ఏజెంట్లు ముంబై మీదుగా బ్యాంకాక్‌కు విమానంలో తరలించారు. అక్కడ నుంచి పొరుగుదేశాలకు అక్రమ రవాణా చేశారు. అమెరికా, బ్రిటన్ దేశాల్లోని ఎన్ఆర్ఐలను లక్షంగా చేసుకుని ఆన్‌లైన్ మోసాలు సాగించేలా వీరికి శిక్షణ ఇచ్చారు. సైబర్ క్రైమ్ శిక్షణకోసం భారతీయులను లావోస్‌కు పంపిన దాఖలాలు కూడా బయటపడ్డాయి. అంతర్జాతీయ సైబర్ బానిసత్వ రాకెట్‌లో ఇద్దరు ప్రధాన నిందితులను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అరెస్టు చేయగలిగింది. ఈ ఇద్దరు నిందితుల్లో ఒకరు గుజరాత్‌కు చెందిన హితేష్ అర్జన సౌమ్య కాగా, మరొకరు హైదారాబాద్‌కు చెందిన కొలనాటి నాగశివ అలియాస్ జేమ్స్. కొలనాటి నాగశివ అలియాస్ జేమ్స్‌ను మే 19న కొల్‌కతాలోని నేతాజీ సుబాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్టు చేశారు. లుక్ అవుట్ నోటీస్ ప్రకారం లావోస్ నుండి వచ్చిన తరువాత అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. హితేష్ అర్జన సౌమ్యను ఢిల్లీలో అరెస్టు చేయగలిగారు. హెూం మంత్రిత్వశాఖ సమన్వయంతో సైబర్ బానిసత్వానికి గురైన అనేక మంది బాధితులతో అతను ఇటీవల మయన్మార్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చాడు. కంబోడియా, మయన్మార్, లావోస్‌ల్లోని అక్రమ సైబర్ కాల్ సెంటర్ల నుంచి రక్షించబడిన బాధితుల ఫిర్యాదుల ఆధారంగా తెలంగాణ పోలీసులు అరెస్టు చేయడం గమనార్హం. బాధితుల్లో కొందరిని థాయ్‌లాండ్‌లో ఒక్కొక్కరని 5000 డాలర్లకు అమ్మేయడం కూడా జరిగింది. తెలంగాణకులోని కొహెడ్‌కు చెందిన బాధితుడు తన అనుభవం చెబుతూ బ్యాంకాక్‌కు 200 కి.మీ దూరంలో మంచి జాబ్ ఉందని ఏజెంట్ నమ్మించాడని, తీరా అక్కడకు వెళ్లాక రోజుకు 16 గంటల పని అప్పచెప్పారని, పని చేయడానికి మొండికేయగా, అక్కడున్న చైనీయులు తన పాస్‌పోర్టు గుంజుకున్నారని, చివరకు అక్కడున్న ఆర్మీ వాళ్లకు తాము దొంగతనంగా ఆ దేశానికి వచ్చామని చెప్పి ఆర్మీ వాళ్లకు పట్టించగా జైలు పాలయ్యానని వాపోయాడు. ఇదే విధమైన మోసంతో సుమారు ఐదు వేల మంది భారతీయులు కాంబోడియాకు వెళ్లి నానా అవస్థలు పడుతున్నారు. మోసగాళ్లు వీరిచే బలవంతంగా చట్టవ్యతిరేక సైబర్ నేరాలు చేయిస్తూ స్వదేశంలోని భారతీయుల నుంచి భారీగా డబ్బులు దండుకుంటున్నారు. కాంబోడియా వేదికగా జరుగుతున్న ఈ స్కామ్‌లో బాధితులను బలవంతంగా దింపుతున్నారు. తాము కేంద్ర ప్రభుత్వ అధికారులుగా నటించి వారిచే సైబర్ నేరాలు చేయిస్తున్నారు. మహిళల పేర్లు, నకిలీ ఫోటోలతో తమతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతాలు ఓపెన్ చేయించి ఈ వ్యవహారాలు నడిపిస్తున్నారని బాధితులు వాపోతున్నారు. రోజూ టార్గెట్లు విధించేవారని, అవి నెరవేర్చని వారికి భోజనం కూడా పెట్టేవారు కాదని చెప్పుకొచ్చారు. ఫేస్‌బుక్‌తోపాటు వివిధ డేటింగ్ యాప్‌ల్లో మహిళలవలే తమతో నటింపచేస్తూ భారతీయులను నమ్మిస్తున్నారని, వారి నుంచి క్రిప్టో పెట్టుబడుల పేరిట డబ్బులు దండుకుంటున్నారని తెలిపారు. కాంబోడియాలో ఈ విధంగా దాదాపు 5 వేల మంది భారతీయ నిరుద్యోగులు చిక్కుకున్నారని దర్యాప్తు సంస్థలు అంచనా వేస్తున్నాయి. ఇదే విధంగా మయన్మార్‌లో సైబర్ క్రైమ్ రాకెట్ సాగుతోంది. బాధితులను సోషల్ మీడియా ద్వారా సంప్రదించి థాయిలాండ్, ఇతర తూర్పు ఆసియా దేశాలకు ఉద్యోగాల పేరిట పంపుతున్నారు. పర్యాటక వీసాలపై ఏజెంట్లు మయన్మార్ సరిహద్దుల వరకు తీసుకెళ్తున్నారు. అక్కడనుంచి పడవల్లో నదులు దాటించి చివరికి సాయుధ తిరుగుబాటు దారుల నియంత్రణలో ఉన్న ప్రాంతాల్లో దింపుతున్నారు. అక్కడనుంచి బాధితులకు తీరని నరకయాతన సాగుతోంది. పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకుని బందీలుగా ఉంచుతున్నారు. చెప్పినపని చేయకుంటూ అవయవాలను తొలగిస్తామని బెదిరిస్తున్నారు. ఈ విధంగా మయన్మార్ సైబర్ క్రైమ ఇరుక్కున్న 60 మంది భారతీయులను మహారాష్ట్ర పోలీస్ సైబర్ విభాగం రక్షించగలిగింది. ఈ కేసుకు సంబంధించి ఒక విదేశీయుడితో సహా ఐదుగురు ఏజెంట్లను అరెస్ట్ చేసింది. ఇదిలా ఉండగా ఉత్తరాది కేంద్రంగా సైబర్ నేరాలు చేసే సూత్రధారులకు సహాయం చేసే పాత్రధారులు హైదరాబాద్ నగరంలో కూడా ఉంటున్నారు. బోగస్ వివరాలతో బ్యాంకు ఖాతాలు తెరిపించి ఇవ్వడం ద్వారా సహకరిస్తూ కమీషన్లు తీసుకుంటున్నారు. వర్క్ ఫ్రమ్‌హెూమ్ అన్న పేరుతో స్కామ్ నడుస్తుండడం ఇటీవలనే బయటపడింది. ఇందులో ప్రధాన పాత్ర వహించిన నలుగురిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. వర్క్ ఫ్రం హెూమ్ ఉద్యోగం ద్వారా రోజుకు రూ. 17 వేల నుంచి రూ. 18 వేల వరకు సంపాదించుకునే అవకాశం ఉంటోందని నమ్మిస్తున్నారు. అంతేకాదు తమ వద్ద కొన్ని స్కీమ్‌లు ఉన్నాయని పెట్టుబడులు పెడితే భారీగా లాభాలు వస్తాయని నమ్మిస్తున్నారు.



# ఆర్సీబీకి అత్యంత కీలకం

65 రోజులుగా జరుగుతున్న ఐపీఎల్ 2025 చివరి దశలో ఇవాళ చివరి మ్యాచ్ లక్నో వేదికగా జరగనుంది. ఆర్సీబీ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ మధ్య జరగనున్న ఈ మ్యాచ్ ఆర్సీబీకు అత్యంత కీలకంగా మారింది. ఇప్పటికే ప్లే ఆఫ్‌కు చేరినప్పటికీ ఇవాళ గెలిస్తే టాప్ 2 లో చేరుతుంది. ప్రయోజనం పొందుతుంది. టాప్ 2లో చేరేందుకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, విజయంతో సీజన్ ముగించేందుకు లక్నో సూపర్ జెయింట్స్ ఇవాళ తలపడనున్నాయి. ఐపీఎల్ 2025 సీజన్ 18లో ప్లే ఆఫ్ నాలుగు జట్లు ఎప్పుడో ఖరారైనా ఇవాళ్టి మ్యాచ్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. ఎందుకంటే ప్లే ఆఫ్‌లోని నాలుగు జట్లలో ఒకటైన ఆర్సీబీ టాప్ 2లో నిలిచేందుకు ఇదే చివరి అవకాశం. ప్రస్తుతం ఆర్సీబీ మూడో స్థానంలో ఉండగా ముంబై ఇండియన్స్ నాలుగో స్థానంలో ఉంది. 13 మ్యాచ్‌లు ఆడి 17 పాయింట్లతో ఉన్న ఆర్సీబీ చివరి మ్యాచ్ లక్నో సూపర్ జెయింట్స్‌పై గెలిస్తే 19 పాయింట్లతో గుజరాత్ టైటాన్స్‌ను వెనక్కి నెట్టి టాప్ 2లో చేరుతుంది. టాప్ 2లో చేరిన జట్లకు ప్రయోజనాలు ఉన్నాయి. క్వాలిఫయర్ 1 లో గెలిస్తే నేరుగా ఫైనల్ చేరుతుంది. ఒకవేళ ఓడినా వెనక్కి వెళ్లదు. ఫైనల్ చేరేందుకు మరో అవకాశం ఉంటుంది. అందుకే టాప్ 2 అనేది ఐపీఎల్‌లో చాలా కీలకం. ప్రస్తుతం టాప్ 2లో పంజాబ్ కింగ్ లెవెన్, గుజరాత్ టైటాన్స్ ఉన్నాయి. పంజాబ్ కింగ్స్ లెవెన్ 19 పాయింట్లతో అగ్రస్థానం కైవసం చేసుకుంది. ముంబైని తన చివరి మ్యాచ్‌లో ఓడించడం ద్వారా అగ్రస్థానంలోకి దూసుకెళ్లింది. ఇక గుజరాత్ టైటాన్స్ 18 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. ఇప్పుడు ఆర్సీబీ విజయం సాధిస్తే 19 పాయింట్లతో రెండో స్థానాన్ని ఆక్రమిస్తుంది. గుజరాత్ మూడో స్థానానికి పడిపోతుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరులో ఓపెనర్లు ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లీ నిలబడితే చాలు ఇక మ్యాచ్ ఆర్సీబీ చేతికి వచ్చినట్టే. అదే సమయంలో మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు రజత్ పాటిదార్, జితేష్ శర్మ, షెఫర్డ్, కృనాల్ పాండ్యా, టీమ్ డేవిడ్‌లు రాణించాల్సిన అవసరం ఉంది. ఇక లక్నో సూపర్ జెయింట్స్‌కు సొంత గడ్డపై జరుగుతున్న మ్యాచ్ కావడంతో కాస్త బలం ఉంటుంది. చివరి మ్యాచ్ కావడంతో విజయంతో సీజన్ ముగించాలనే ఆలోచనతో ఉంది. లక్నో పిచ్ బ్యాటింగ్ అనుకూలమైంది. ఇక్కడ జరిగిన మూడు మ్యాచ్‌లలో 200 దాటి స్కోరు నమోదైంది. టాస్ గెలిచిన జట్టు ఫీల్డింగ్ ఎంచుకోవచ్చు. ఎలాంటి వర్షసూచన లేదు.

## అమ్మాయితో అలా అడ్డంగా

# దొరికిపోయాడు




ఈ అర్ష్‌దీప్ సింగ్ ఓ అమ్మాయితో సోషల్ మీడియాలో చాట్ చేసిన వీడియో స్క్రీన్ షాట్ వీడియో వైరల్ అవుతుంది. అయితే ఈ వీడియో లీక్ సదరు యువతే బట్టబయలు చేసినట్లు తెలుస్తోంది. ఈ చాట్‌లో ఎలాంటి అసభ్యకరమైన మెసేజులు లేవు. కేవలం ఏం చేస్తున్నావ్ ? మీ ఇల్లు ఎక్కడ ? వంటి ప్రశ్నలు మాత్రమే అర్ష్‌దీప్ సింగ్ సదరు యువతిని అడిగాడు. దానికి ఆ అమ్మాయి సమాధానం చెప్పింది. అలాగే ఆ అమ్మాయి ఫోటో సూపర్ అంటూ అర్ష్‌దీప్ సింగ్ కూడా సింబల్ పెట్టాడు. ఈ చాట్‌కు సంబంధించి వీడియో నెట్టింటా వైరల్ అవుతోంది. అయితే, దీనిపై క్రికెటర్ ఇప్పటి వరకు ఎలాంటి స్పందన ఇవ్వలేదు. అయితే, సదరు యువతే ఈ చాట్‌కు సంబంధించిన స్క్రీన్ షాట్లు సోషల్ మీడియాలో పెట్టింది. ఇలా టీమిండియా పేసర్ అర్ష్‌దీప్ సింగ్ చాట్ చేసి మరీ కొత్త వివాదంలో చిక్కుకున్నాడు. ఇందులో కేవలం అర్ష్‌దీప్ సింగ్ ఆ అమ్మాయితో మాట్లాడటానికి మాత్రమే ప్రయత్నించాడు. సదరు యువతి ఆ చాట్ స్క్రీన్ షాట్లను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసేసింది. ఈ వైరల్ వీడియోపై సోషల్ మీడియాలో భిన్న స్పందనలు వస్తున్నాయి. కొంత మంది అర్ష్‌దీప్ సింగ్‌ను విమర్శిస్తుండగా.. మరికొంతమంది అనవసరమైన ఈ విషయాలపై ఎందుకు దృష్టి అని వ్యాఖ్యలు చేస్తున్నారు. అంతేకాదు ఆ అమ్మాయి సోషల్ మీడియా వేదికగా అర్ష్‌దీప్ సింగ్‌తో చాట్ చేసిన స్క్రీన్ షాట్‌లను వీడియోను ఎందుకు షేర్ చేయాలి అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. అయితే ఈ వీడియో లిక్‌పై అర్ష్‌దీప్ సింగ్ ఇప్పటివరకు ఎలాంటి స్పందన ఇవ్వలేదు. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన కూడా ఆయనకు సంబంధించిన ప్రతినిధులు కూడా చేయలేదు. ఈ సీజన్లో అర్ష్‌దీప్ సింగ్ 12 మ్యాచుల్లో.. 11 ఇన్నింగ్స్ ఆడి.. 16 వికెట్లు పడగొట్టాడు. డెత్ ఓవర్లతో పాటు బంతి కూడా అద్భుతంగా రాణిస్తాడు అర్ష్‌దీప్ సింగ్ . పంజాబ్ కింగ్స్ తరపున ప్రస్తుతం ఆడుతున్నాడు. అయితే ఈ చాట్ లీక్ అవ్వడంతో అర్ష్‌దీప్ సింగ్ తాజాగా ట్రెండింగ్ లో నిలిచారు. ప్రస్తుతం ఈ వీడియో ఇంస్టాగ్రామ్ వేదికతో పాటు స్నాప్ చాట్ లో కూడా వైరల్ అవుతుంది. పంజాబ్ కింగ్స్ జట్టులో ఎంతో కీలకంగా ఉన్నాడు అర్ష్‌దీప్ సింగ్.

# ఐపీఎల్ ఫైనల్‌కు త్రివిధ దళాలు



ఐపీఎల్ ముగింపు దశకు చేరుకుంది. జూన్ 3న అహ్మదాబాద్? నరేంద్రమోదీ స్టేడియంలో ఫైనల్ మ్యాచ్ జరగనుంది. అయితే ఈ ఫైనల్?ను? కాస్త ప్రత్యేకంగా మార్చేందుకు బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. 'ఆపరేషన్ సిందూర్'ను విజయవంతం చేసిన భారత సాయుధ దళాలను ఫైనల్? మ్యాచ్?కు ఆహ్వానించింది. ఈ సందర్భంగా వారిని సత్కరించాలని బోర్డు నిర్ణయించింది. ఈ విషయాన్ని మంగళవారం బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు.'ఆపరేషన్ సిందూర్‌ను మన సాయుధ దళాలు విజయవంతం చేశాయి. ఆ సమయంలో భారత సాయుధ దళాలు ప్రదర్శించిన శౌర్య, పరాక్రమాలు అద్భుతం. దేశ రక్షణ కోసం వారి నిస్వార్థ సేవ దేశానికే స్ఫూర్తిదాయకం. అందుకే ఐపీఎల్ క్లోజింగ్ సెలబ్రేషన్స్? మన సాయుధ దళాలకు గౌరవార్థం అంకితం ఇవ్వాలని నిర్ణయించాం. ఈ కార్యక్రమానికి ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, వాయుసేనాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె.త్రిపాఠి, మిలిటరీ టాప్ ర్యాంక్ అధికారులు, పలువురు జవాన్లను ముగింపు వేడుకకు ఆహ్వానించాం. క్రికెట్ అంటే చాలా మందికి ఇష్టం. కానీ, దేశ సార్వభౌమత్వం, సమగ్రత, భద్రత కంటే ఏదీ ఎక్కువ కాదు' అని సైకియా వెల్లడించారు. ఫైనల్ వేదిక అహ్మదాబాద్ స్టేడియంలో జరగనున్న ముగింపు వేడుకల్లో ప్రముఖ గాయకుల ప్రదర్శనలతో పాటు మిలిటరీ బ్యాండ్స్‌తో పరేడ్ కూడా ఉండే అవకాశం ఉండనున్నట్లు తెలుస్తోంది. ఆర్మీతోపాటు క్రికెట్ మాజీలు, బీసీసీఐ ప్రముఖులు కూడా ఈ ఫైనల్?కు హాజరు అయ్యే ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలో భద్రత కూడా మరింత పటిష్ఠంగా ఉండనుంది.కాగా, ఇవాళ్టితో లీగ్ మ్యాచ్?లు పూర్తి కానున్నాయి. ఇక మే 29న క్వాలిఫయర్ 1, మే 30న ఎలిమినేటర్, జూన్ 01న క్వాలిఫయర్ 2, జూన్ 03న ఫైనల్ జరగనున్నాయి. పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్ ప్లేఆఫ్స్?లో ఆడనున్నాయి.

# జితేశ్ జిగేల్




## లఖ్‌నవూపై అద్భుత విజయం
## పంత్ సెంచరీ వృధా
## క్వాలిఫయర్-1కు బెంగళూరు

లఖ్‌నవూ: రాయల్ చాలెంజర్స్ బెంగళూరు సత్తా చాటుకుంది. ఎలిమినేటర్ గండాన్ని తప్పించుకోవాలంటే లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌పై కచ్చితంగా గెలిచి తీరాల్సిందే. కళ్లముందు 228 పరుగుల భారీ లక్ష్యం ఉన్నప్పటికీ.. కెప్టెన్ జితేశ్ శర్మ (33 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సర్లతో 85 నాటౌట్) చిరస్మరణీయ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. విరాట్ కోహ్లీ (30 బంతుల్లో 10 ఫోర్లతో 54) కూడా సహకరించడంతో బెంగళూరు 6 వికెట్లతో నెగ్గింది. దీంతో 19 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచిన ఆర్‌సీబీ క్వాలిఫయర్-1లో పంజాబ్‌తో ఆడనుంది. 2016 తర్వాత బెంగళూరు టాప్-2లో చోటు దక్కించుకోవడం విశేషం. ఇందులో ఓడిన జట్టుకు మరో చాన్స్ ఉంటుంది. అలాగే ఐపీఎల్‌లో ఆర్‌సీబీకిదే అత్యధిక ఛేదన కావడం విశేషం. ముందుగా లఖ్‌నవూ 20 ఓవర్లలో 3 వికెట్లకు 227 పరుగులు చేసింది. కెప్టెన్ రిషభ్ పంత్ (61 బంతుల్లో 11 ఫోర్లు, 8 సిక్సర్లతో 118 నాటౌట్) శతకంతో సత్తాచాటగా, మిచెల్ మార్ష్ (37 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సర్లతో 67) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఛేదనలో బెంగళూరు 18.4 ఓవర్లలో 4 వికెట్లకు 230 పరుగులు చేసి నెగ్గింది. మయాంక్ (23 బంతుల్లో 5 ఫోర్లతో 41 నాటౌట్), సాల్ట్ (19 బంతుల్లో 6 ఫోర్లతో 30) ఆకట్టుకున్నారు. ఓరౌర్కీకి 2 వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా జితేశ్ నిలి

%ముందు విరాట్.. ఆ తర్వాత జితేశ్: భారీ ఛేదనను ఆర్‌సీబీ సజావుగానే ఆరంభించింది. మొదట ఓపెనర్ విరాట్ కోహ్లీ విజయంపై ఆశలు రేకెత్తించగా.. జితేశ్ తుఫాన్ ఇన్నింగ్స్‌తో ముగించాడు. రెండో ఓవర్‌లో విరాట్ నాలుగు ఫోర్లతో ఆకట్టుకున్నాడు. మరో ఓపెనర్ సాల్ట్ ఆరో ఓవర్‌లో వెనుదిరిగినా పవర్‌ప్లేలో జట్టు 66/1 స్కోరుతో నిలిచింది. ఇక ఎనిమిదో ఓవర్‌లో రజత్ (14), లివింగ్‌స్టోన్ (0)లను పేసర్ ఓరౌర్కీ అవుట్ చేయడంతో 90/3తో తడబడినట్టు కనిపించింది. అయితే మయాంక్ పదో ఓవర్‌లో హ్యాట్రిక్ ఫోర్లతో రన్‌రేట్ తగ్గకుండా చూశాడు. 27 బంతుల్లో అర్ధసెంచరీ సాధించాక విరాట్‌ను పేసర్ అవేశ్ వెనక్కి పంపాడు. ఈ సమయంలో మయాంక్-జితేశ్ జోడీ వేగంగా ఆడే ప్రయత్నం చేసింది. ముఖ్యంగా జితేశ్ 14వ ఓవర్‌లో 6,4.. తర్వాతి ఓవర్‌లో 4,6,4,4తో పరుగుల వరద పారించాడు. 17వ ఓవర్‌లో హైడ్రామా నెలకొంది. తొలి బంతికే జితేశ్ అవుటైనా అది నోబ్‌గా తేలడంతో బతికిపోయాడు. ఇక అదే ఓవర్‌లో స్పిన్నర్ దిగ్వేష్ అతడిని మన్కడింగ్ కూడా చేశాడు. కానీ పంత్ అప్పీల్‌ను వెనక్కితీసుకోవడంతో నాటౌట్‌గా ప్రకటించారు. ఓ సిక్సర్‌తో 22 బంతుల్లోనే జితేశ్ హాఫ్ సెంచరీ కూడా పూర్తయ్యింది. 18వ ఓవర్‌లో అతడి 4,4,6,6తో 21 రన్స్ రావడంతో సమీకరణం 12 బంతుల్లో ఏడు పరుగులకు మారింది. దీంతో బెంగళూరు మరో 8 బంతులుండగానే నెగ్గింది

పంత్-మార్ష్ ధనాధన్:

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ ఇన్నింగ్స్‌లో కెప్టెన్ రిషభ్ పంత్ అజేయ శతకంతో పాటు ఓపెనర్ మార్ష్ అదరగొట్టాడు. బౌలర్ ఎవరైనా బాదుడే లక్ష్యంగా ఈ జోడీ ముందుకు సాగడంతో స్కోరుబోర్డు ఉరకలెత్తింది. మార్‌క్రమ్ స్థానంలో ఆడిన అరంగేట్ర ఓపెనర్ బ్రీట్‌స్కీ (14)ని మూడో ఓవర్‌లోనే తుషార బౌల్డ్ చేశాడు. కానీ మరో వికెట్ తీసేందుకు ఆర్‌సీబీ బౌలర్లు చెమటోడ్చాల్సి వచ్చింది. వన్‌డౌన్‌లో బరిలోకి దిగిన పంత్ ఈసారి ఆత్మవిశ్వాసంతో కనిపించాడు. ఇప్పటికే జట్టు ప్లేఆఫ్స్ నుంచి నిష్క్రమించిన వేళ ఎలాంటి ఒత్తిడీ లేకుండా సహజశైలిలో ఆడడం కనిపించింది. రాగానే బాదుడు ఆరంభిస్తూ నాలుగో ఓవర్‌లో 6,4,4తో 18 రన్స్ అందించాడు. దీంతో జట్టు పవర్‌ప్లేలో 55 పరుగులు సాధించింది. ఇక భువీ ఓవర్‌లో 6,4తో ఆకట్టుకున్న పంత్.. పదో ఓవర్‌లో 6,4,4తో 29 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. అప్పటికి మార్ష్ ఇంకా 26 పరుగుల దగ్గరే ఉండడం గమనార్హం. కాస్త ఆలస్యంగా జోరు పెంచిన మార్ష్ పేసర్ షెఫర్డ్ వేసిన ఇన్నింగ్స్ 12వ ఓవర్‌లో 4,6 బాదాడు. అలాగే సుయాష్ ఓవర్‌లో సిక్సర్‌తో 31 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. అటు పంత్ మాత్రం తన ధాటిని కొనసాగిస్తూ 15వ ఓవర్‌లో రెండు సిక్సర్లతో అదుర్స్ అనిపించాడు. అయితే తర్వాతి ఓవర్‌లో మార్ష్ సైతం రెండు వరుస సిక్సర్లతో ఊపు మీద కనిపించినా పేసర్ భువీకి చిక్కాడు. దీంతో రెండో వికెట్‌కు 152 పరుగుల మెరుపు భాగస్వామ్యం ముగిసింది. పంత్ మాత్రం తన ధాటిని ఆపకుండా 18వ ఓవర్‌లో రెండు ఫోర్లతో 54 బంతుల్లోనే శతకాన్ని పూర్తి చేశాడు. ఈ సంతోషంలో తను రెండు చేతులూ కింద పెట్టి తలకిందులుగా జంప్ చేస్తూ (సోమర్‌సాల్ట్) సంబరాలు చేసుకున్నాడు. అలాగే ఆఖరి రెండు ఓవర్లలో 26 పరుగులు చేసిన ఎల్‌ఎసజీ పూరన్ (13) వికెట్ కోల్పోయినా భారీ స్కోరుతో ప్రత్యర్థికి సవాల్ విసిరింది





## పుష్పలో పాత్రను
# మిస్ చేసుకున్నా
## : నారా రోహిత్

నారా రోహిత్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు నారా రామమూర్తి నాయుడు కుమారుడైన రోహిత్ సినిమాల మీద ఆసక్తితో ఎప్పుడో బాణం అనే సినిమాతో హీరోగా లాంచ్ అయ్యాడు. ఆ తర్వాత చేసిన సోలో ఇలాంటి సినిమా ఆయనకు మంచి హిట్ వచ్చింది. ఆ తర్వాత చేస్తున్న సినిమాలన్నీ వైవిధ్యంగా ఉన్నా ఎందుకో హిట్స్ అందుకోలేకపోయాడు. అయితే ఆయన తాజాగా భైరవం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ సినిమాలో ఆయన మంచు మనోజ్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకున్నాడు. మే 30వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న నేపథ్యంలో నారా రోహిత్ మీడియాతో ముచ్చటించాడు. ఈ సందర్భంగా అనేక విషయాలు పంచుకున్న ఆయన తాను పుష్ప లాంటి సినిమాను మిస్ చేసుకున్నట్లు- వెల్లడించాడు. తనను పుష్ప సినిమాలోని ఫహద్ ఫాజిల్ క్యారెక్టర్ కోసం ముందు అడిగారని, అయితే మాటలు జరుగుతున్న సమయంలోనే ఆ సినిమాను పాన్ ఇండియా సినిమాగా చేయాలని భావించి ఆ సమయంలో ఫహద్ ఫాజిల్‌ను సంప్రదించారని చెప్పుకొచ్చాడు. ఇక భైరవం సినిమా బాగా కుదిరిందని, తమిళంలో శశి కుమార్ చేసిన పాత్ర తాను ఇక్కడ పోషించానని చెప్పుకొచ్చాడు. కచ్చితంగా భైరవం హిట్ అవుతుందని నమ్మకం ఆయన వ్యక్తం చేశాడు. అలాగే తాను సుందరకాండ అనే సినిమాతో మరో నెల రోజుల్లో మళ్లీ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు- వెల్లడించాడు.

# కన్నప్ప హార్డ్ డిస్క్ చోరీ
## అందులోనే ప్రభాస్ యాక్షన్ సీన్లు



మంచు విష్ణు హీరోగా తెరకెక్కుతున్న 'కన్నప్ప' సినిమాకు సంబంధించి ఓ కీలక పరిణామం చోటు- చేసుకున్న విషయం తెలిసిందే. కన్నప్ప చిత్రానికి సంబంధించిన ముఖ్యమైన దృశ్యాలు, డేటా ఉన్న హార్డ్ డ్రైవ్ మాయం అయినట్లు- చిత్రబృందం తాజాగా వెల్లడించింది. దీనికి సంబంధించి ఇప్పటికే 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీపై నిర్మాణ సంస్థ నమ్మక ద్రోహం కేసు కూడా నమోదు చేసింది. సినిమా ఎగ్జిక్యూటివ్ నిర్మాత రెడ్డి విజయ్ కుమార్ ఫిర్యాదు మేరకు ఫిల్మ్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇదిలావుంటే మిస్ అయిన హార్డ్ డిస్క్‌కి సంబంధించి కీలక సమాచారం బయటపడింది. ఈ హార్డ్ డిస్క్‌లో సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ యాక్షన్ సీన్లు కూడా ఉన్నాయని తెలుస్తోంది. దీనిపై చిత్రబృందం ఇప్పటివరకు ఎటు-వంటి అధికారిక ప్రకటన చేయలేదు. 'కన్నప్ప' సినిమాలో ప్రభాస్ దాదాపు 30 నిమిషాల పాటు- కనిపించనున్నారని మంచు విష్ణు ఇటీ-వల వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో ప్రభాస్ 'రుద్ర' అనే శక్తివంతమైన పాత్రలో కనిపించబోతున్నారని, ఆయన స్క్రీన్-టైమ్ సినిమా కథను మలుపు తిప్పే విధంగా ఉంటుందని చిత్ర బృందం చెబుతోంది. ముఖ్యంగా, మోహన్ బాబు, ప్రభాస్ మధ్య వచ్చే సన్నివేశాలు అత్యద్భుతంగా ఉంటాయని విష్ణు పేర్కొన్నారు. ప్రభాస్ యాక్షన్ సీక్వెన్స్‌లు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని అభిమానులు కూడా భారీ అంచనాలు పెట్టు-కున్నారు. ఈ నేపథ్యంలో హార్డ్ డిస్క్ మాయం కావడంతో చిత్ర యూనిట్ తీవ్ర ఆందోళనలో ఉంది. హార్డ్ డిస్క్ బ్యాకప్ పెట్టు-కున్న కూడా.. ఎవరైనా ఆన్‌లైన్‌లో లీక్ చేస్తే.. ఎలా అని చిత్రబృందం ఆందోళన పడుతుంది.



# టెలిగ్రామ్ స్కామ్.. అలెర్ట్ చేసిన తెలుగు బ్యూటీ..

తెలుగు బ్యూటీ, హీరోయిన్ పూజిత పొన్నాడ గురించి అందరికీ తెలిసిందే. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటూ.. అప్డేట్స్ అండ్ పిక్స్ షేర్ చేస్తుంటుంది. మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ను సంపాదించుకున్న అమ్మడు.. తన పేరును ఉపయోగించి ప్రజలను మోసం చేస్తున్న టెలిగ్రామ్ స్కామ్ గురించి తాజాగా మాట్లాడింది. స్కామర్స్ పంపుతున్న మెసేజెస్ స్క్రీన్ షాట్స్ ను షేర్ చేసిన పూజిత.. ముగ్గురు ఇన్ స్టాగ్రామ్ అకౌంట్స్ ఫాలో అయితే రూ.180 డబ్బులు ఇస్తామని మోసం చేస్తున్నట్లు తెలిపారు. అస్సలు తాను టెలిగ్రామ్ లో లేనని క్లారిటీ ఇచ్చారు. ఇలా చేయమని ఎవరినీ ఎప్పుడూ అడగలేదని వెల్లడించారు. "డబ్బు కోసం నన్ను ఫాలో అవ్వమని టెలిగ్రామ్ లో సందేశాలు వస్తున్నాయని నాకు చాలా మెసేజ్ లు వస్తున్నాయి. ఇలాంటి స్కామ్ లా బారినపడొద్దు. నేను టెలిగ్రామ్‌లో లేను. దయచేసి ఫ్రీ గా వచ్చిన డబ్బుల కోసం వెంపర్లాడొద్దు. ఎవరూ మోసపోవద్దు" అంటూ పూజిత పొన్నాడ ఇప్పుడు సోషల్ మీడియాలో తెలిపారు. ఇక పూజిత కెరీర్ విషయానికొస్తే.. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో జన్మించిన ఆమె, తన తండ్రి జాబ్ రీత్యా ఢిల్లీ, చెన్నై వంటి నగరాల్లో పెరిగింది. చెన్నైలోని %వా=వీ% ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ లో బీటెక్ పూర్తిచేశారు. ఆ తర్వాత టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో ఉద్యోగం చేశారట. 2015లో ఉప్మా తినేసింది అనే షార్ట్ ఫిల్మ్ తో సినీ ఇండస్ట్రీలోకి వచ్చిన పూజిత.. 2016లో ఊపిరి మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చారు. ఆ సినిమాలో గ్యాలరీ మేనేజర్ పాత్ర పోషించారు. 2018లో వచ్చిన బ్లాక్ బస్టర్ హిట్ అయిన రంగస్థలం చిత్రంలో ఆది పినిశెట్టి ప్రియురాలి పాత్రలో నటించి విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. 2019లో సీనియర్ నటుడు రాజశేఖర్ కల్కి మూవీలో ఎస్ఐ పాత్రలో మెప్పించారు. హ్యాపీ వెడ్డింగ్, రాజు గాడు, మిస్ ఇండియా, రావణాసుర, ఓదెల రైల్వే స్టేషన్ లో కనిపించారు. ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు మూవీతోపాటు. మరిన్ని సినిమాల్లో కూడా యాక్ట్ చేస్తున్నారు. మరి ఎలాంటి హిట్స్ అందుకుంటారో వేచి చూడాలి.

# త్వరలోనే పహల్గామ్ కు వెళతా
## : కమలహాసన్



ప్రముఖ సినీ నటుడు కమలహాసన్ తాజా చిత్రం 'థగ్ లైఫ్' విడుదలకు సిద్ధమవుతుతోంది. ఈ తరుణంలో ఆయన చేసిన వ్యాఖ్యలు సినీ, రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్నాయి. జూన్ 5న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా ప్రచార కార్యక్రమాలను ఉద్దేశపూర్వకంగానే తగ్గించామని కమలహాసన్ స్పష్టం చేశారు. దేశంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా సంబరాలు చేసుకోవడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రస్తుతం 'థగ్ లైఫ్' సినిమా ప్రమోషన్లలో భాగంగా తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కమల్ పలు కీలక విషయాలను పంచుకున్నారు. మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో శింబు, త్రిష వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. సినిమా గురించి కమల్ మాట్లాడుతూ, " 'థగ్ లైఫ్' చిత్రాన్ని అనేక భావోద్వేగాల సమ్మేళనంగా రూపొందించాం. చిత్ర బృందం మొత్తం ఎంతో కష్టపడి పనిచేసింది. ఈ సినిమా విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.

# రుక్మిణీ వెంటపడుతున్న అదృష్టం!

ఒకప్పుడు బాలీవుడ్ నుంచి .. కోలీవుడ్ నుంచి టాలీవుడ్ కి అందమైన భామలు క్యూ కట్టేవారు. ఆ తరువాత కాలంలో మలయాళ బ్యూటీలు తరలిరావడం ఎక్కువైంది. అయితే ఇటీవల కాలంలో మాత్రం కన్నడ నుంచి దిగుతున్న అందగత్తెల సంఖ్య కూడా పెరుగుతూ వెళుతోంది. అలాంటి వారి జాబితాలో ఇప్పుడు ఎక్కువగా రుక్మిణీ వసంత్ పేరు వినిపిస్తోంది. రుక్మిణీ వసంత్ పేరు వినగానే 'సప్త సాగరాలు దాటి' సినిమా గుర్తుకు వస్తుంది. ఈ కన్నడ హిట్ తోనే రుక్మిణి కెరియర్ జోరందుకుంది. చాలా సింపుల్ గా కనిపిస్తూనే, చూపులన్నింటినీ తన చుట్టూ తిప్పుకోవడం ఆమె ప్రత్యేకత. సహజమైన నటన .. హావభావ విన్యాసం ఆమెకి మంచి మార్కులు .. మరింత క్రేజ్ ను తెచ్చిపెడుతున్నాయి. దాంతో అదృష్టం కూడా ఇప్పుడు అందగత్తెల వెంటనే పడుతోందని అంతా చెప్పుకుంటున్నారు. ఆల్రెడీ విజయ్ సేతుపతితో కలిసి నటించిన రుక్మిణి, శివకార్తికేయన్ తో కలిసి 'మదరాసి'లో నటించింది. సెప్టెంబర్ 5వ తేదీన ఈ సినిమా విడుదల కానుంది. ఇక ఎన్టీఆర్ తో ప్రశాంత్ నీల్ తెరకెక్కించనున్న 'డ్రాగన్' సినిమాలో కూడా ఈ భామ పేరే వినిపిస్తోంది. అలాగే త్రివిక్రమ్ - వెంకటేశ్ కాంబినేషన్లోను, సందీప్ రెడ్డి వంగా - ప్రభాస్ కాంబినేషన్లోను ఆమె పేరు వినిపిస్తోంది. చూస్తుంటే రుక్మిణీ వసంత్ కన్నడలో కంటే ఎక్కువగా తెలుగులో బిజీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి మరి!



# 'స్పిరిట్' స్టోరీ లీక్... 'డర్టీ పీఆర్ గేమ్స్' అంటూ
## దీపిక పీఆర్‌పై సందీప్ రెడ్డి వంగా ఆగ్రహం!





రెబల్ స్టార్ ప్రభాస్, ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో 'స్పిరిట్' అనే సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. అయితే, ఈ మూవీలో మొదట దీపిక పదుకొణెని హీరోయిన్‌గా అనుకున్న సందీప్ రెడ్డి.. ఆ తర్వాత ఆమెను తీసేశారు. దీపిక అనేక కండిషన్లు పెట్టడం వల్లే ఆమెకు సందీప్ గుడ్ బై చెప్పేశారని వార్తలొచ్చాయి. తాజాగా దీపిక స్థానంలోకి యానిమల్ బ్యూటీ త్రిప్తి డిమ్రీని తీసుకున్న సంగతి తెలిసిందే. దీనికి ప్రతి చర్యగా ఆమె పీఆర్ టీం స్పిరిట్ స్టోరీని లీక్ చేసినట్లు సమాచారం. దీంతో దీపిక పదుకొణె, ఆమె పీఆర్ టీమ్‌పై సందీప్ రెడ్డి వంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. 'డర్టీ పీఆర్ గేమ్స్' అంటూ 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) వేదికగా సందీప్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. "మీరు ఇలా ఏం చేసినా నన్ను ఏం చేయలేరు.. ఈ సారి మొత్తం స్టోరీని లీక్ చేసుకోండి" అంటూ ట్వీట్ చేశారు. ఇదేనా మీ ఫెమినిజం అంటూ సందీప్ రెడ్డి వంగా కౌంటర్లు కూడా వేశారు. ఈ మేరకు దర్శకుడు 'ఎక్స్'లో పెట్టిన పోస్టు ఇప్పుడు వైరల్‌గా మారింది. "నేను ఓ నటికి కథ చెప్పినప్పుడు.. ఆమెపై వంద శాతం నమ్మకంతో చెబుతాను. మా మధ్య నాన్ డిస్క్లోజర్ అగ్రిమెంట్ ఉంటుంది. కానీ మీరు ఇలాంటి వ్యవహారాలు చేసి మీది మీరే బయటపెట్టుకుంటున్నారు. ఓ యంగ్ నటిని కిందకు లాగడం, ఆమెను విమర్శించడం, నా స్టోరీని లీక్ చేయడం.. ఇదేనా మీ ఫెమినిజం. ఒక సినిమా కోసం ఎన్నో ఏళ్లు కష్టపడాల్సి వస్తుంది. నాకు సినిమానే ప్రపంచం.. మీకు ఇది అర్థం కాదు. ఎప్పటికీ అర్థం చేసుకోలేరు కూడా. మొత్తం కథను బయటపెట్టేసినా నాకు పోయేదేమీ లేదు" అని సందీప్ రెడ్డి వంగా ట్వీట్ చేశారు. దీనికి 'డర్టీ పీఆర్ గేమ్స్' అంటూ హ్యాష్ ట్యాగ్‌ని జోడించారు. అలానే తన దైన స్టయిల్‌లో హిందీలోని ఓ డైలాగ్‌ని కూడా పంచుకున్నారు.